ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20

కుమరం భీం

మంగళవారం 22 ఆగస్టు 2017

నీలి విప్లవానికి.. నిరాశే..





చేపల కోసం వల వేస్తున్న మత్స్యకారుడు

- వర్షాలు లేక నిండని చెరువులు
- రిజర్వాయర్లకే చేప విత్తనాలు పరిమితం
- చేపపిల్లల సరఫరా కోసం ఎదురుచూస్తున్న కాంట్రాక్టర్లు
- లక్ష్యానికి సగం దూరంలోనే మత్స్యశాఖ

నీలి విప్లవానికి నిరాశే ఎదురవుతోంది. వర్షాభావ పరిస్థితి చేపపిల్లల పెంపకానికి ఆటంకం కానుంది. జిల్లాలో ప్రస్తుతం ఎక్కడ చూసినా వట్టిపోయిన చెరువులు, కుంటలే దర్శనమిస్తున్నాయి. ఇప్పటివరకు ఈ సీజన్‌లో చెప్పుకో దగిన వర్షాపాతం నమోదుకాలేదు. ఫలితంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీలివిప్లవం కార్యక్రమానికి ఆదిలోనే హంసపాదు ఎదురైంది. చేప విత్తనాలు రిజర్వాయర్లకే పరిమితమయ్యాయి. మత్స్యశాఖ లక్ష్యం సగానికే పరిమితమైంది. దీంతో ఈ వృత్తిపై ఆశలు పెంచుకున్న మత్స్యకారులకు నిరాశ నిస్పృహలకు గురిచేస్తోంది.

6లో

(ఆంధ్రజ్యోతి, ఆసిఫాబాద్)

కన్నుల పండువగా

కాడెడ్ల పండుగ



- భక్తి శ్రద్ధలతో పూజలు
- బసవన్నలతో ఊరూరా ర్యాలీలు

6లో

(ఆంధ్రజ్యోతి, ఆసిఫాబాద్)

లింగాపూర్ మండల కేంద్రంలో బసవన్నలను ప్రదర్శనగా తీసుకువస్తున్న రైతులు

నవోదయ అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

- పాల్గొన్న తొమ్మిది జిల్లాల క్రీడాకారులు
- 164 రకాల ఈవెంట్లు, 92 మంది క్రీడాకారులు హాజరు
- ఆత్మవిశ్వాసంతో ఆడితేనే విజయం కలెక్టర్ చంపాలాల్

20లో - కాగజ్‌నగర్



అథ్లెటిక్ పోటీలు



రెబ్బెన మండల కేంద్రం మీదుగా ఫోర్‌లేన్ రోడ్డుగా మారనున్న డబుల్ రోడ్డు

బతుకులు ఆగమాగం...

ఫోర్‌లేన్ రోడ్డు విస్తరణ పనులు రెబ్బెన మండల కేంద్రంలోని చిరువ్యాపారులకు శాపంగా మారింది. ఏళ్లకుపైగా జీవనోపాధి పొందుతున్న చిరువ్యాపారులు ఉపాధి అవకాశాలు కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి నెలకొంది. మంచిర్యాల నుంచి చంద్రాపూర్ వరకు చేపడుతున్న ఫోర్‌లైన్ రోడ్డు కోసం ప్రభుత్వం నిధులు మంజూరుచేసింది. సర్వే పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతుండగా దశాబ్దాలుగా రోడ్డు పక్కన చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్న సుమారు 150 కుటుంబాలు ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తమకు ప్రత్యామ్నాయం చూపించాలని, నష్ట పరిహారం ఇప్పించాలని కోరుతున్నారు. 9లో - రెబ్బెన

- ఫోర్‌లేన్ రోడ్డుతో రెబ్బెనలో చిరువ్యాపారులకు ఉపాధి కరువు
- 150 కుటుంబాల పరిస్థితి అయోమయం
- రోడ్డు విస్తరణతో ఇప్పటికే రెండుసార్లు నష్టం
- ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపాలని వినతి

ఇంటర్వ్యూ
I.N.T.E.R.V.I.E.W

ఉద్యాన పంటలకు
సబ్సిడీపై పరికరాలు

- జగన్‌మోహన్‌రెడ్డి, ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి, మంచిర్యాల జిల్లా



మందమర్రి : జిల్లాలో ఉద్యాన పంటలకు సబ్సిడీపై పరికరాలు అందజేస్తున్నామని జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. వాణిజ్య పంటల సాగు వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు పట్టు పరిశ్రమపై అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ మేరకు 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ విశేషాలు..

ప్ర : ఉద్యానవన శాఖ ద్వారా జిల్లాలో ఏయే తోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నారు?

జ : ఉద్యానవన శాఖ కింద మామిడి, దానిమ్మ, యాపిల్‌బేర్, జామ, సుగంధద్రవ్యాలు, కూరగాయలు, పూలతోటల సాగును ప్రోత్సహిస్తున్నాం. ఈ పంటల సాగు రైతులకు లాభసాటిగా ఉంటుంది. పెట్టుబడి తక్కువ దిగుబడి ఎక్కువ అని చెప్పవచ్చు. ఏటా ఈ పంటల వల్ల లాభాలు వస్తూనే ఉంటాయి. జిల్లాలో చాలా మంది రైతులు ప్రస్తుతం పండ్లు, పూలతోటల సాగుపై ఆసక్తి చూపుతున్నారు.

ప్ర : జిల్లాలో రైతులు ఎన్ని ఎకరాల్లో పండ్లతోటలు, కూరగాయలు సాగుచేస్తున్నారు?

జ : జిల్లా రైతులు 16 వేల ఎకరాల్లో మామిడి, 150 ఎకరాల్లో ఇతర పంటలు, 1200 ఎకరాల్లో కూరగాయలు, 4వేల ఎకరాల్లో సుగంధద్రవ్యాలు సాగు చేస్తున్నారు. ఈ పంటలను ఎలా పండించాలో, ఎలాంటి సస్యరక్షణ చర్యలు తీసుకోవాలో ఎప్పటికప్పుడు సూచిస్తున్నాం. చాలామంది రైతులకు వాణిజ్య పంటలపై పూర్తిస్థాయిలో అవగాహన వస్తున్నది.

ప్ర : ఏయే పంటలు అధిక విస్తీర్ణంలో పండిస్తున్నారు?

జ : జిల్లాలో మామిడి మొదటి స్థానంలో ఉండగా పసుపు, మిర్చి, కూరగాయలు, పూల తోటలు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఇతర పంటలు సాగుకు కూడా జిల్లాలో భూములు అనుకూలంగా ఉన్నాయి. ప్రతి ఒక్కరూ నీరు, మట్టి పరీక్ష చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ రెండింటినీ పరీక్షించాలక ఆ భూమిలో ఏయే పంటలు సాగుచేస్తే దిగుబడి అధికంగా వస్తుందో తెలియజేస్తాం.

ప్ర : ఉద్యాన పంటలకు ఎలాంటి సాయం అందజేస్తున్నారు?

జ : ప్రధానంగా మామిడి, ఇతర పంటలు సాగు చేసే ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం సబ్సిడీ, బీసీలకు 90 శాతం, ఐదెకరాలు ఉండే ఓసీ రైతులకు 90 శాతం సబ్సిడీతో తెలంగాణ రాష్ట్ర సూక్ష్మ నీటిసేద్య పథకం(టీఎస్‌ఎంఐటీ) కింద డ్రిప్, మైక్రో ఇరిగేషన్ పరికరాలు అందజేస్తున్నాం. రైతులకు సంబంధించిన కుల ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాకే సబ్సిడీ మంజూరు చేస్తున్నాం.

ప్ర : ఇప్పటివరకు ఎంత మేర సబ్సిడీ అందజేశారు?

జ : ఇప్పటి వరకు 750 హెక్టార్లలో పంటలకుగాను దాదాపు రూ.5 కోట్ల సబ్సిడీపై పరికరాలు అందజేశాం. సబ్సిడీ వల్ల చాలా మంది రైతులు పండ్లతోటల సాగు వైపు మక్కువ చూపుతున్నారు.

ఆరుపదుల వయస్సులోనూ..
అలుపెరగని ఆటగాడు

క్రీడాకారులకు వయస్సుతో సంబంధం లేదనీ, కృషి, పట్టుదల ఉంటే చాలునని పల్లెం రాయలింగు నిరూపిస్తున్నాడు. ఈ బ్యాడ్మింటన్ ఆటగాడు ఆరుపదుల వయస్సులోనూ సత్తాచాటుతున్నాడు. ఉద్యోగవిరమణకు ముందు సింగరేణి తరుపున ఎన్నో పతకాలు సాధించిన రాయలింగు, ఈ నెల 11,12 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రథమ బహుమతి గెలుచుకున్నాడు. అక్కడి సెలక్టర్ల దృష్టిని ఆకర్షించి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికవడమేగాక, గెలుపే లక్ష్యంగా నిరంతర సాధన చేస్తున్నాడు. - మందమర్రి



జీఎం దంపతుల చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకుంటున్న రాయలింగు

● బ్యాడ్మింటన్‌లో రాణిస్తున్న రాయలింగు ● సింగరేణి తరుపున ఎన్నో పతకాలు
● పలు రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా ● తాజాగా జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

మందమర్రిలోని ఒకటో జోన్‌కు చెందిన పల్లెం రాయలింగు రిటైర్డ్ సింగరేణి కార్మికుడు. షటిల్ బ్యాడ్మింటన్‌లో తిరుగులేని ఆటగాడు. 1971లో సింగరేణి కార్మికుడిగా విధుల్లో చేరిన ఆయన, 2008లో ఉద్యోగ విరమణ పొందే వరకు సింగరేణి యాజమాన్యం ఏటా నిర్వహించే వార్షిక క్రీడలతో పాటు రీజియన్ కోల్ ఇండియాస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలో అనేక బహుమతులు సాధించి, సంస్థకు వన్నెతెచ్చారు. ఏరియాస్థాయిలో జరిగే పోటీల్లో సింగిల్స్, డబుల్స్ విభాగంలో ప్రథమ బహుమతులన్నీ రాయలింగునే వరించేవంటే అతిశయోక్తి కాదు. అత్యంత ప్రతిష్టాత్మకమైన కోల్ ఇండియా పోటీలకు 15సార్లు ఎంపికై అందులో ఆరుసార్లు సింగిల్స్, డబుల్స్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించిన ఘనత రాయలింగుది! రాయలింగు విద్యార్థి దశ నుంచే షటిల్ బ్యాడ్మింటన్‌పై ఆసక్తి పెంచుకున్నాడు. జిల్లా రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని బహుమతులను సాధించాడు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత కూడా ఆట మానలేదు. వివిధ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటూ సత్తా చాటుతున్నాడు. ఈ నెల 11, 12లో హైదరాబాద్‌లో జరిగిన 60, 65, 70 విభాగం రాష్ట్రస్థాయి సింగిల్స్, డబుల్స్‌లో ప్రథమ బహుమతి సాధించాడు. ఈయన ఆట తీంపను వీక్షించిన బ్యాడ్మింటన్ అకాడమీ కోచ్ పుల్లెల గోపీచంద్ రాయలింగును ప్రత్యేకంగా అభినందించారు. ఆయన చూపిన ప్రతిభకు ముగ్ధులైన కోచ్‌లు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. దీంతో జాతీయస్థాయి పోటీల్లో ఎలాగైనా పతకం సాధించడమే లక్ష్యంగా ప్రతిరోజూ మందమర్రిలోని సీఈఆర్‌క్లబ్, ఇల్లందుక్లబ్‌లోని ఉడెన్ కోర్టులో సాధన చేస్తున్నాడు. గడిచిన 40 ఏళ్లుగా బ్యాడ్మింటన్‌లో రాణించడమంటే మాటలు కాదు. షటిల్ ఆడాలంటే శారీరక దారుఢ్యం అవసరం. ఈ క్రమంలో ఫిట్‌నెస్ కాపాడుకునేందుకు రాయలింగం పడుతున్న శ్రమ అంతా ఇంతా కాదు. ఆయనతో యువ క్రీడాకారులు సైతం పోటీ పడలేరంటే అతిశయోక్తి లేదు.



రాయలింగు బ్యాడ్మింటన్ క్రీడాకారుడు

జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనాలని.. : పల్లెం రాయలింగు

విద్యార్థిగా ఉన్నప్పుడే షటిల్ బ్యాడ్మింటన్ నేర్చుకున్నాను. సింగరేణి ఉద్యోగంలో చేరిన తర్వాత ఎన్నో పతకాలు సాధించాను. పలువురు సింగరేణి డైరెక్టర్లు, జీఎంలు నన్ను అభినందించారు. సింగరేణి కీర్తి పతాకాన్ని కోల్ ఇండియాలో ఎగరవేశానంటూ కొనియాడారు. ఎలాగైనా జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనాలనేది నా జీవిత ఆశయం. ప్రభుత్వం సహకరిస్తే 60 ప్లస్ విభాగంలో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్రానికి పేరు తీసుకువస్తా.

ఆధ్యాత్మికం

వేంకటేశ్వరుని పూజిస్తే సకల సంతోషాలు

- శ్రీనివాసచార్యులు, పూజారి



మందమర్రి : అలివేలు మంగ సమేత వేంకటేశ్వర స్వామిని పూజిస్తే సుఖసంతోషాలతో పాటు సకల సంపదలు సమకూరుతాయి. వేంకటేశ్వరస్వామి మహిమ గల దేవుడు. ఆయనకు మొక్కులు చెల్లించుకుంటే కోర్కెలు తీరుతాయి. శుక్ర, శనివారాల్లో వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేయడంతోపాటు తులసి ఆకులను మాలగా చేసి వేయడం ద్వారా స్వామివారి అనుగ్రహం కలుగుతుంది. భక్తుల కొంగు బంగారం కావడం వల్లే నిత్యం లక్షలాదిగా తిరుమలకు తరలివెళ్తారు. ప్రతి రోజూ పూజలందుకునే దేవుడిగానూ వేంకటేశ్వరస్వామికి పేరుంది. ఉదయం 5 గంటలకు ప్రత్యేక పూజార్చన చేయడం ద్వారా సకల దోషాలు తొలిగి, శుభాలు చేకూరుతాయి. నిరుద్యోగులకు ఉద్యోగప్రాప్తితో పాటు యువతీ యువకులకు వివాహాలు జరుగుతాయి.



Employee Voice

ఉద్యోగి వాయిస్

పాఠశాలల్లో తాగునీటి వసతి కల్పించాలి

- మాకెనపల్లి శ్రీనివాస్, టీటీయూ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి



మందమర్రి : అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, తాగునీటి వసతి కల్పించాలి. కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం నేపథ్యంలో మరుగుదొడ్లు లేక ఆరుబయటకు వెళ్తే పురుగూపుట్రా కరిసే ప్రమాదముంది. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టినా నేటికీ అసంపూర్తిగానే ఉన్నాయి. నీటి సౌకర్యం లేక పలుచోట్ల నిరుపయోగంగా దర్శనమి స్తున్నాయి. అధికారులు కాగితాలపై లెక్కలతో సరిపెట్టకుండా పాఠశాలల్లో రీ-సర్వే చేపట్టి, సమస్యలను గుర్తించాలి. తక్షణమే మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేయాలి. అదే విధంగా సురక్షిత తాగునీటి కోసం ప్రతి పాఠశాలలో నీటి శుద్ధి యంత్రం ఏర్పాటుచేయాలి. ఎలాంటి సమస్యలు లేనప్పుడే విద్యార్థులు చదువుపై దృష్టిపెట్టి, మంచి ఫలితాలు సాధించగలరు. ఆ దిశగా ఉన్నతాధికారులు కృషి చేయాలి.

ఉపాధిహామీ పనుల్లో అక్రమాలు

- రూ. 3 లక్షల నిధులు దుర్వినియోగం
- ప్రజా వేదికలో వెల్లడించిన అధికారులు
- ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్ల తొలగింపు

కోటపల్లి : మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలో నిర్వహించిన ఉపాధిహామీ పథకం పనులకు సంబంధించిన సామాజిక తనిఖీలో అక్రమాలు వెలుగు చూశాయి. వారం రోజులుగా తనిఖీ బృందాలు నిర్వహించిన సామాజిక తనిఖీలకు సంబంధించి సోమవారం కోటపల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో డీఆర్‌డీఓ వెంకటి, ఎంపీపీ మోడెం జయలక్ష్మిల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావేదికలో అధికారులు వివరాలు వెల్లడించారు. ఒక్కో గ్రామ పంచాయతీలో చేపట్టిన పనులపై నివేదికలు చదివి వినిపించారు. మండల వ్యాప్తం గా రూ. 3,10,022 నిధులు దుర్వినియోగం అయినట్లు తేలడంతో ఇందుకు బాధ్యులైన జనగామ, కొళ్లూరు ఫీల్డ్ అసిస్టెంట్లు రాజలింగు, సమ్మయ్యను సస్పెండ్ చేశారు. ముఖ్యంగా సర్వాయిపేటలో రూ. 99,4 95, అన్నారంలో రూ. 29,5 55, పంగిడి సోమారంలో రూ. 11,432, షెట్‌పల్లిలో రూ. 19,538, నక్కలపల్లిలో రూ. 11,675, జనగామలో రూ. 22,177, దేవులవాడలో రూ. 13,979, కొళ్లూరులో రూ. 17,250, పారుపెల్లిలో రూ. 12,084. కోటపల్లిలో రూ. 26,666 నిధులకు సంబంధించి లెక్కలు తేలలేదు. దీంతో సంబంధిత ఫీల్డ్ అసిస్టెంటులపై రూ. 70,300 జరిమానా విధించారు. గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించకపోవడం, మస్టర్లపై సంతకాలు లేకపోవడం, ఎంబీలు లేకుండా బిల్లుల చెల్లింపు లాంటి అక్రమాలు బయట పడ్డాయి. కొళ్లూరులో 44 మంది కూలీల నుంచి ఫీల్డ్ అసిస్టెంట్ సమ్మయ్య డబ్బులు వసూలు చేసినట్లు బయట పడింది. జనగామలో నర్సరీలో మొలకెత్తని మొక్కలను గ్రామాలకు షిఫ్టింగ్ చేసి నిధులు డ్రా అయిన విషయం ప్రజా వేదికలో వెలుగు చూసింది.


కోటపల్లిలో ఉపాధిహామీ పనులపై ప్రజా వేదిక నిర్వహిస్తున్న అధికారులు

● పోస్టల్ సిబ్బంది చేతివాటం...

ఉపాధిహామీ బిల్లుల చెల్లింపులో పోస్టల్ సిబ్బంది చేతివాటం ప్రజావేదికలో బయటపడింది. కొళ్లూరు బీపీఎం అప్సర్ దొరా అని పిలుస్తేనే డబ్బులు ఇస్తాడని, బిల్లులు చెల్లించినప్పుడల్లా 10 శాతం కమీషన్ ఇవ్వాల్సిందేనని తనిఖీల్లో వెల్లడైన ట్లు అధికారులు తెలిపారు. మల్లంపేట గ్రామంలో తొర్రెం గీత అనే మహిళకు చేసిన పనులకు గాను రూ. 6,300 రావాల్సి ఉండగా వేలి ముద్రలు తీసుకున్న ఇక్కడి బీపీఎం రాందేవ్ రూ.2వేలు మాత్రమే ఇచ్చాడని బాధితురాలు డీఆర్‌డీఓ ఎదుట గోడు వెళ్లబోసుకుంది. ఇలా పలు చోట్ల బీపీఎంలు కూలీల వద్ద నుంచి డబ్బులు తీసుకుంటున్నారని తనిఖీల్లో వెల్లడైంది. వీరిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు డీఆర్‌డీఓ వెంకటి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎంఏ అలీం, ఏపీఓ వెంకటేశ్వర్, ఎస్సార్పీలు నరేంద్ర, ఆనంద్‌రావులతో పాటు డీఆర్‌పీలు, సర్పంచులు ఎంపీటీసీలు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి



మృతి చెందిన గేదె

కన్నెపల్లి: మండలంలోని జన్కాపూర్ గ్రామంలో అమర్‌నాథ్ శ్రీనివాస్ అనే వ్యక్తి గేదె పొలంలో మేతకు వెళ్లి పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైర్ కు విద్యుత్ సరఫరా కావడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ రూ.15వేలు ఉంటుందని యజమాని తెలిపాడు.

కారు బోల్తా : త్రుటిలో తప్పిన ప్రమాదం

ఆసిఫాబాద్‌రూరల్: పట్టణంలోని పెద్దవాగు వంతెనపై ఆదివారం రాత్రి కారు బోల్తా పడింది. కాగజ్‌నగర్ నుంచి ఆసిఫాబాద్ వస్తున్న కారు అదుపు తప్పి వంతెనపై బోల్తా కొట్టింది. ఆ సమయంలోనే అటువైపు నుంచి గణేశ్ విగ్రహాన్ని తీసుకువస్తున్న ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన సంఘసేవ యువజన సంఘం నాయకులు కార్తీక్, సంజీవ్, సాయి ఇతరుల సహాయంతో కారును పైకి లేపి అందులో ఉన్న వ్యక్తులను బయటకు తీశారు. కాగా కారులో ఉన్నవారికి ఎలాంటి గాయాలు కాలేదు. ఈ సందర్భంగా యువకులను పలువురు అభినందించారు.


బోల్తా పడిన కారును తీస్తున్న యువకులు



డ్రాపౌట్ విద్యార్థులకు పోలీసుల కౌన్సెలింగ్

జైనూర్: నేట్నూర్ పంచాయతీ తుమ్మిడిగూడకు చెందిన ఇద్దరు డ్రాపౌట్ విద్యార్థులను సిర్పూర్ ఎస్సై రామారావు కౌన్సెలింగ్ నిర్వహించి కంచన్‌పల్లి ఆశ్రమ పాఠశాలలో చేర్పించారు. తుమ్మిడిగూడ గ్రామానికి చెందిన జంగు, బ్రహ్మదేవ్‌లు పశువుల కాపర్లుగా వెళ్తున్నట్లు తెలుసుకుని ఎస్సై విద్యార్థులతో పాటు పోషకులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. తల్లిదండ్రులు, విద్యార్థులను పాఠశాలకు పంపిస్తామని ఒప్పుకోవడంతో గ్రామ పోలీస్ అధికారి ద్వారా లింగాపూర్ మండలంలోని కొంచన్‌పల్లి పాఠశాలలో 9వ తరగతిలో చేర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చదువుకునే వయస్సు పిల్లలందరు పాఠశాలల్లో ఉండేలా తల్లిదండ్రులు చూడాలని సూచించారు. చదువుతోనే పిల్లలకు భవిష్యత్తు ఉంటుందని చెప్పారు.


కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న ఎస్సై రామారావు

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


మృతుడు వినోద్ (ఫైల్)

జన్నారం : మండలంలోని కలమడుగు చెక్‌పోస్ట్ వద్ద ఆదివారం రాత్రి బ్యాగేటి వినోద్(24)అనే వక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఎస్సై రమేష్ కథనం ప్రకారం... నిర్మల్ జిల్లా దస్రాబాద్ మండలం గొడిషిర్యాల గ్రామానికి చెందిన వినోద్‌తో పాటు మరో ముగ్గురు మిత్రులు జగిత్యాల వెళ్లి వినాయకుడి విగ్రహాన్ని కొనుగోలు చేసుకొని తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో కలమడుగు చెక్‌పోస్ట్ వద్ద అర్ధరాత్రి ఆటో ట్రాలీలో వెనుక భాగంలో ఉన్న వినోద్ తలకు చెక్‌పోస్టు ఇనుప రాడ్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నలుగురికి గాయాలు

కన్నెపల్లి: మండలంలోని రెబ్బెన, ముత్తాపూర్ రహదారిపై ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు కాలి నడకన వస్తున్న ఇద్దరిని ఢీ కొట్టడంతో నలుగురికి గాయాలయ్యాయి. రెబ్బెన నుంచి కొత్తాపూర్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి రోడ్డుపై వెళ్తున్న వారిని గమనించకుండా ఢీ కొట్టాడు. దీంతో బైక్ అదుపుతప్పి పడిపోయింది. ఈ సంఘటనలో కాలినడకన వెళ్తున్న వీరగౌని నారాగౌడ్, గంగిరెడ్డి మోహన్‌రెడ్డి, బైక్‌పై వెళ్తున్న అర్క రాజం, అర్కశేఖర్‌కు గాయాలయ్యాయి. వీరగౌని నారాగౌడ్‌కు కాలు విరుగడంతో ప్రైవేట్ వాహనంలో ఆసుపత్రికి తరలించారు. మిగతా ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. ద్విచక వాహనదారుడు మడే సతీష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై లక్ష్మణ్ తెలిపారు.

బీట్ అధికారి సస్పెన్షన్

జన్నారం : జన్నారం డివిజన్‌లోని ఇందన్‌పల్లి రేంజ్ పరిధి కలమడుగు ఇన్‌చార్జి బీట్ అధికారి జాడి సత్యనారాయణను సస్పెండ్ చేస్తున్నట్లు మంచిర్యాల జిల్లా అటవీ శాఖ అధికారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. విధుల నిర్లక్ష్యం కారణంగానే సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

జ్వరంతో బాలుడి మృతి

జైనూర్: మండలంలోని మార్లవాయి గ్రామానికి చెందిన గెడెం ప్రవీణ్(5) అనే గిరిజన బాలుడు సోమవారం జ్వరంతో మృతి చెందాడు. ప్రవీణ్ కొన్ని రోజులుగా జ్వరంతో బాదపడుతున్నాడు. ఆసుపత్రుల్లో చూపించినప్పటికీ నయం కాలేదు. పరిస్థితి విషమించి మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు.

చెక్ బౌన్స్ కేసులో ఒకరికి ఏడాది జైలు

మంచిర్యాల క్రైం : మంచిర్యాల పట్టణం చింతపండు వాడకు చెందిన మొ గులూరి వెంకటేశ్వర్లు భూ విక్రయంలో చెల్లని చెక్కు ఇచ్చి మోసానికి పాల్పడినందుకు గానూ ఏడాది జైలు శిక్ష ఖరారు చేస్తూ మంచిర్యాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రమేష్ తీర్పునిచ్చారు. పట్టణంలోని చింతపండు వాడకు చెందిన మొలిగూరి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి సీసీసీ నస్పూర్‌కు చెందిన జాబీతహేర్ అనే వ్యక్తికి సంబంధించిన సర్వే నంబర్ 20లో రెండు ఎకరాల నాలుగు గుంటలు భూమిని కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. కొనుగోలు చేసే క్రమంలో అడ్వాన్స్‌గా 7 లక్షల 92 వేలు చెల్లించి తన పేరిట భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. జాబితహేర్‌కు చెల్లించాల్సిన మిగతా బ్యాలన్స్ కింద వెంకటేశ్వర్లు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుకు చెందిన 54 లక్షల 58 వేల రూపాయల చెక్కును ఇచ్చాడు. కాగా వెంకటేశ్వర్లు ఇచ్చిన చెక్కును తహేర్ బ్యాంకులో వేశాడు. అకౌంట్‌లో డబ్బులు లేకపోవడంతో చెక్ బౌన్స్ అయ్యింది. బాదితుడు కోర్టును ఆశ్రయించగా కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి రమేష్ వెంకటేశ్వర్లు మోసానికి పాల్పడినందుకు గాను ఏడాది జైలు శిక్షతో పాటు డబ్బులను చెల్లించాలని తీర్పునిచ్చారు. సకాలంలో డబ్బులు చెల్లించని పక్షంలో మరో ఆరు నెలల జైలు శిక్షను అనుభవించాల్సిందిగా న్యాయమూరి వెల్లడించారు.

శ్మశాన వాటికల్లో మొక్కలు నాటాలి : ఎంపీపీ


సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న తహసీల్దార్

బెజ్జూరు : శ్మశాన వాటికలు, డంపింగ్ యార్డుల్లో మొక్కలు నాటాలని ఎంపీపీ సిరిపురం మంజుల సూచించారు. సోమవారం పెంచికలపేట మండలంలోని బొంబాయిగూడ, ఎల్లూరు, ఎల్కపల్లి శ్మశాన వాటికలు, డంపింగ్ యార్డుల కోసం స్థలాన్ని పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం హరితహారం పథకాన్ని పకడ్బందీగా ప్రారంభించిందని చెప్పారు. దీన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తహసీల్దార్ రియాజ్ అలీ హరితహారం వివరాలు వెల్లడించారు. కార్యక్రమంలోఎంపీడీఓ తోటాజీ, ఆర్‌ఐ హరిదాస్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సిర్పూర్(టి)లో...

సిర్పూర్(టి): ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల, చేనులలో మొక్కలు నాటాలని తహసీల్దార్ యుగేందర్ అన్నారు. సోమవారం కలెక్టర్ ఆదేశాల మేరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు మూడు రోజుల పాటు మండలంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. హుడ్కిలి, నవేగాం, జక్కాపూర్ తదితర గ్రామాల్లో ఈ సందర్భంగా మొక్కలను నాటారు. రేషన్ డీలర్లు కూడా మొక్కల పెంపకంపై నిత్యావసర సరుకుల కోసం వచ్చే వారికి అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో గిర్దావర్ రామునాయక్, వీఆర్వో కిషన్‌రావు, సర్పంచు చౌదరి ప్రభాకర్ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌లో...

కాగజ్‌నగర్ టౌన్: కాగజ్‌నగర్ పట్టణంలోని ధమ్మభూమిలో సోమవారం హరితహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ది బుద్ధిస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు వివరించారు. కార్యక్రమంలో సొసైటీ రాష్ట్ర నాయకులు జగదీష్, వాంఖేడే, జిల్లా నాయకులు బిశ్వాస్ జగతప్, భీంరావు జాడే, శంకర్ చల్లూరి, వసంత్, మహేష్, నాయకులు ఆనంద్ రావు, సంగదీప్, రమేష్, తానాజీతో పాటు తదితరులు పాల్గొన్నారు.

శివమల్లన్న ఆలయంలో భక్తుల పూజలు


ఈసుగాం ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

కాగజ్‌నగర్ రూరల్: మండలంలోని ఈసుగాం శివమల్లన్న ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు చివరి సోమవారం అమావాస్య సందర్భంగా ఆలయంలో అభిషేకం, అర్చన, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కాగజ్‌నగర్ మండలం ఈసుగాం శివమల్లన్న ఆలయంలో మండలంలోని ఈసుగాం, నజ్రుల్ నగర్, రాస్పెల్లి, కాగజ్‌నగర్‌తో పాటు వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి గర్భగుడిలోని శివలింగానికి క్షీరాభిషేకం చేపట్టారు. చివరి సోమవారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో శివాలయం కిటకిటలాడింది.

ఘనంగా పొలాల అమావాస్య

● కాడెద్దులకు రైతుల పూజలు ● ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు

కాగజ్‌నగర్ రూరల్/సిర్పూర్(టి)/కౌటాల/బెజ్జూరు/ దహెగాం/చింతలమానెపల్లి

కాగజ్‌నగర్ మండలంలో సోమవారం రైతులు పొలాల పండగను ఘనంగా నిర్వహించారు. వేకువజామునే ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం పంట పొలాల్లోని గట్లపై నైవేద్యాన్ని ఉంచి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎడ్లను రంగులతో అలంకరించి ఆలయాల చుట్టూ ప్రదక్షినలు చేయించారు. **సిర్పూర్(టి)** మండలంలో పండుగ సందర్భంగా ఎడ్లను అందంగా అలంకరించి పూజలు నిర్వహించారు. సాయంత్రం మండల కేంద్రంలో పెద్దబండ వాగులోని ఎల్లమ్మ ఆలయం వద్ద ఎడ్లతో ప్రదర్శన నిర్వహించారు. అలాగే బాలాజీ వేంకటేశ్వర ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేయించారు. అనంతరం ఎడ్లతో శోభాయాత్ర నిర్వహించారు. **కౌటాల** మండలంలో గ్రామస్థులు మట్టితో తయారు చేసిన ఎడ్ల ప్రతిమలను పూజించారు. అనంతరం నైవేద్యాలు చేసి సాయంత్రం కాడెడ్లను రంగులు, పూల మాలలు తదితరాలతో అందంగా తీర్చిదిద్దారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లు, వీధుల్లో ఊరేగింపు నిర్వహించి ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. **బెజ్జూరు,** పెంచికలపేట మండలాల్లో రైతులు ఎడ్లకు పూజలు నిర్వహించి ఆయా గ్రామాల్లోని పోచమ్మ ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేపట్టారు. **దహెగాం** మండలంలో పొలాల అమావాస్యను పురస్కరించుకుని రైతులు ఎడ్లకు, పంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎడ్లను దేవాలయాలకు తీసుకు వెళ్లి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. **చింతలమానెపల్లి** మండలంలో ఎడ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి పోచమ్మ ఆలయం వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా నైవేద్యం సమర్పించారు. అనంతరం మట్టితో చేసిన ఎడ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.


చింతలమానెపల్లిలో కాడెడ్లతో ప్రదర్శనగా వస్తున్న రైతులు




దహెగాంలో ఆలయం చుట్టూ ఎడ్లతో ప్రదక్షిణ చేస్తున్న రైతులు, కౌటాలలో... సిర్పూర్(టి)లో...

గణేశ్ ఉత్సవాలను.. శాంతియుతంగా నిర్వహించుకోవాలి

కాగజ్‌నగర్: గణేశ్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని కాగజ్‌నగర్ డీఎస్పీ హబీబ్ ఖాన్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సంతోష్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలోనే కాగజ్‌నగర్ పట్టణానికి మిని ఇండియాగా పేరుందని చెప్పారు. ఇంతటి ఔన్నంత్యం ఉన్న కాగజ్‌నగర్ పట్టణంలో నవరాత్రులు కూడా అట్టహాసంగా ఎలాంటి వివాదాలు లేకుండా నిర్వ హించుకోవాలని అన్నారు. తహసీల్దార్ రాంమోహ న్‌రావు మాట్లాడుతూ వినాయన నవరాత్రులు జి ల్లాలో ఎక్కడ జరుగని విధంగా కాగజ్‌నగర్‌లో జరుగడం గొప్ప విషయమన్నారు. చాలా చక్కటి కార్యక్రమాలతో యేటేటా నిర్వహించ డం అభినందనీయమని చెప్పారు. ఈ సారి కూడా ఎలాంటి వివాదాలు, సమస్యలు లేకుండా శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలన్నారు. సమావేశంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై మాజీద్, కౌన్సిలర్లు, రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ దామోదర్, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

● ప్రశాంతంగా...

కాగజ్‌నగర్ రూరల్: మండలంలో 25వ తేదీ నుంచి చేపట్టే గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని రూరల్ సీఐ ప్రసాద్‌రావు, ఈసుగాం ఎస్సై సుధాకర్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలోని వినాయక మండపాల కమిటీ సభ్యులతో పోలీస్‌స్టేషన్ ఆవరణలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేశ్ నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావివ్వకుండా భక్తిశ్రద్ధలతో నిర్వహించాలన్నారు. ముఖ్యంగా మూడు ఫీట్ల కంటే ఎత్తైన విగ్రహాలను ప్రతిష్ఠించే వారు పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండపాల వద్ద కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పుడు డీజేలు ఉపయోగించరాదని హెచ్చరించారు. ఇలా ఎవరైనా అతిక్రమించి డీజేలు వాడినట్లయితే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రతి రోజు పోలీసు పెట్రోలింగ్ నిర్వహించనున్నామని చెప్పారు. మండలుల అధ్యక్ష, కార్యదర్శులు ఏ రోజు కార్యక్రమాలను ఆ రోజు తెలియజేయాలన్నారు. అదే విధంగా మండలుల వద్ద అలంకరణ కోసం ఏర్పాటు చేసే విద్యుత్ దీపాలతో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. విద్యుధాఘాతం, తదితర దుర్ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు తెలిపారు. నిమజ్జనం రోజు శాంతియుతంగా కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని ఇందుకు మండలుల సభ్యులు పోలీసులకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో రూరల్ ఎస్సై రాజేష్, ఈసుగాం, కాగజ్‌నగర్ రూరల్ ఏఎస్సైలు, పోలీసు సిబ్బంది, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

● దహెగాంలో...

దహెగాం : నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్సై దీకొండ రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గణేశ్ మండలుల కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రులు శాంతియుత వాతావరణంలో నిర్వహిం చుకోవాలని చెప్పారు. మండలుల నిర్వహకులు పోలీసుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద ఎలాంటి అల్లర్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు.


పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతున్న ఎస్సై సుధాకర్


కాగజ్‌నగర్‌లో మాట్లాడుతున్న డీఎస్పీ హబీబ్‌ఖాన్

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.	WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

జిల్లా స్టాఫ్ రిపోర్టర్	9985456906	కెరమెరి	9440690739
ఆసిఫాబాద్	9440448014	తిర్యాణి	9703356529
ఆసిఫాబాద్‌రూరల్	9985444404	జైనూర్	9440031560
రెబ్బెన	9440234848	లింగాపూర్	9494431001
వాంకిడి	9440922479		

భక్తిశ్రద్ధలతో పొలాల అమావాస్య

● ఆలయాల చుట్టూ కాడెద్దుల ప్రదక్షిణ



ఆసిఫాబాద్‌లో ఊరేగింపు నిర్వహిస్తున్న రైతులు



ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్టీవో శ్యాంనాయక్

ఆసిఫాబాద్ : జిల్లా కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులు, ప్రజలు పొలాల అమావాస్య పండుగను సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. బసవన్నలను ప్రత్యేకంగా అలంకరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలను చేపట్టారు. పట్టణంలోని దస్నాపూర్ నుంచి బసవన్నలతో రైతులు ప్రదర్శన చేపట్టారు. భక్తి పాటలు, నృత్యాలతో ప్రదర్శన అంకమరాజు ఆలయం వరకు కొనసాగింది. అనంతరం రైతులు ఏడాదంతా కష్ట పడి తమ సాగుకు సహకరించిన పశువులకు ప్రత్యేక పూజలు నిర్వహించి పిండి వంటలు చేసి తినిపించారు. ఉదయం నుంచి బసవన్నలను శుభ్రంగా కడిగి కొమ్ములను రంగులతో అలంకరించారు. అనంతరం మధ్యాహ్నం నుంచి అన్ని గ్రామాల్లో తమ ఎడ్లకు ఎలాంటి వ్యాధులు సక్రమించకుండా కాపాడాలని వేడుకుంటూ ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి విశ్వప్రసాద్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గందం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బాలేష్‌గౌడ్, జిల్లా రవాణా శాఖాధికారి అజ్మీర శ్యాంనాయక్, ఉప సర్పంచ్ గోవింద్, బీజేపీ నాయకులు బోనగిరి సతీష్‌బాబు, విశాల్, హిందు వాహిని నాయకులు విజయ్‌కుమార్, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

● లింగాపూర్‌లో...

లింగాపూర్: మండలంలోని రైతులు కాడేద్దులను సమీప చెరువులు, కుంటల్లోకి తీసుకువెళ్లి శుభ్రం చేశారు. అనంతరం ఎడ్లను రంగు, రంగులతో అందంగా తీర్చిదిద్ది హనుమాన్ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. ఇంటి ఆవరణంలో ఎడ్లను తీసుకోవచ్చి ఇంట్లో తయారు చేసిన నైవేద్యంను తినిపించారు. సర్పంచులు, గ్రామ పటేళ్లు హనుమాన్ ఆలయంలో మొక్కులు తీర్చుకుని కాడెద్దులకు పూజలు నిర్వహించారు. మండలంలోని మామిడిపల్లి, కొత్తపల్లి, వంజరిగూడ, దాంపూర్, చోర్‌పల్లి, తదితర గ్రామాల్లో రైతులు పండుగలను ఘనంగా జరుపుకున్నారు.

● జైనూర్‌లో...

జైనూర్: మండలంలోని రైతులు కాడేద్దులను అందంగా తీర్చిదిద్ది హనుమాన ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేయించారు. అనంతరం ఇంటి ఆవరణంలోకి ఎడ్లను తీసుకోవచ్చి వాటిని నైవేద్యం తినిపించారు. అదే విధంగా పంటలు బాగా దిగుబడిని ఇవ్వాలని ప్రత్యేక పూజలు నిర్వహింహచారు. ఎడ్ల ప్రదక్షిణల అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన తోరణం గ్రామ పటేల్‌లు తేంపేశారు.మండలములోని జైనూర్, జామ్ని, పవర్‌గూడ, జంగామ్, ఉషేగాం, పాట్నాపూర్, గూడమామడ, అడ్డెసర్,ఆశాపెల్లి, జెండాగూడ, ఢబోలి, మార్లావాయి, రాశిమెట్ట తదితర గ్రామాల్లో యువకులు కబడ్డీ, వాలీబాల్ తదితర ఆటల పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ విమల ప్రకాష్, జడ్పీటీసీ ఆస్రా అయ్యూబ్‌ఖాన్, సర్పంచ్‌లు మడావి భీంరావ్, మెస్రం లక్ష్మణ, పెందూర్‌అర్జున్, అడె జనాబాయి పాల్గొన్నారు.

● వాంకిడిలో...

వాంకిడి: మండలంలోని రైతులు కాడేద్దులను హనుమాన్ ఆలయాల వద్దకు తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంవద్ద నిర్వహించిన ఎడ్ల ప్రదర్శణకు తిలకించేందుకు ప్రజలు తర లివచ్చా రు. అనంతరం ఆయా గ్రామాల్లో తమ పశులను భాజా భజంత్రీలతో ఊరేగిస్తూ ఇళ్లకు తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం ప్రారంభం నుంచి ఉపావసాలతో ఉన్న మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఈ రోజు విరమించారు.

● సిర్పూర్(యూ)లో...

సిర్పూర్(యూ): మండలంలోని పండుగ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో రైతులతో పాటు భక్తులు ఉదయం నుంచే పూజలు నిర్వహించారు. రైతులు బసవన్నలను ప్రత్యేకంగా అలంకరించి ఆలయాల్లో ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం బసవన్నలకు పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో హనుమాన్, సాయిబాబా ఆలయంలో రైతులు తమ బసవన్నలతో పూజలు నిర్వహించి ప్రదక్షిణలు చేయించారు. సర్పంచ్ ఆత్రం ఓం ప్రకాష్ ఆలయంలో ప్రత్యే క పూజలు నిర్వహించారు. వీరితో పాటు ఎస్సై రామారావు ఆదివాసీల ఇళ్లకు వెళ్లి పండుగ శుభకాంక్షలు తెలియజేయడంతో పాటు బసవన్నలకు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఆత్రం భగవంతరావు, గ్రామస్థులు సన్మన్‌రావు, పాండురంగ్, నాగోరావు, శ్యాంరావు, బుజ్జి, మాదు, వెంకటేశ్వర్, మారుతి, భీంరావు, కోట్నాక మారుతి తదితరులు పాల్గొన్నారు.

● రెబ్బెనలో...

రెబ్బెన : మండలంలోని రైతులు తమ పశువులను ఉదయం గ్రామసమీపంలోని వాగులు, వంకల వద్ద శుభ్రం కడిగి అందంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గ్రామాల్లోని ఆయా ఆలయాల వద్దకు తీసుకు వెళ్లి ప్రదక్షి ణలు నిర్వహించారు.

● తిర్యాణిలో...

తిర్యాణి: మండలంలో ప్రజలు పొలాల అమావాస్యను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమ తమ ఎడ్లను ఉదయాన్నే శుభ్రంగా కడిగి రంగురంగులతో అలంకించారు. సాయంత్రం వివిద గ్రామాల్లోని హనుమాన్ ఆలయాల వద్దకు తీసుకువచ్చి ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయంవద్ద నిర్వహించిన ఎడ్ల ప్రదర్శణను తిలకించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

● కెరమెరిలో...

కెరమెరి: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే పశువులను ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ఎడ్లను పూజించి నైవేద్యం పెట్టారు. సాయంత్రం ఆయా గ్రామాల్లోని ఆలయాల వద్ద ఎడ్లతో ప్రదర్శణ నిర్వహించారు.



కెరమెరిలో ఎడ్ల కొమ్ములను అలంకరిస్తున్న రైతు





వాంకిడిలో హనుమాన్ ఆలయం వద్ద కాడెద్దుల ప్రదర్శన , సిర్పూర్(యూ)లో ఆలయంలో పూజలు చేస్తున్న ఎస్సై, రైతులు

చేయూత ఆధ్వర్యంలో రూ.5కే భోజనం

ఆసిఫాబాద్: పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో చేయూత స్వచ్ఛంద సంస్థ సభ్యులు రూ. 5కే భోజనం అందించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగానికి జిల్లాలోని 15 మండలాల నుంచి వచ్చిన ప్రజలకు రూ.5లకే భోజనం అందించారు. కార్యక్రమంలో చేయూత సభ్యులు తిరుపతి, ప్రతాప్, రాజేందర్, రాకేష్, నవీన్‌సాయి,కార్తీక్, అమర్, సాయికృష్ణ, జావీద్, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై రేపు ప్రజావాణి

లింగాపూర్: మండల కేంద్రంలో బుధవారం భూముల సమస్యల పరిష్కారానికి తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించనున్నామని తహసీల్దార్ బాబుసింగ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో భూ సమస్యలు ఉన్న వారు ఈ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి జేసీ అశోక్ కుమార్, ఆర్డీవో కదం సురేష్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరు కానున్నారని చెప్పారు. సమావేశంలో ఆర్ఐ విలాస్, గోపి, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

నేడు భవాని మాత జాతర

వాంకిడి: మండలంలోని సరండి గ్రామసమీపంలోని బోడగుట్టపై మంగళవారం భవానిమాత జాతర నిర్వహించనున్నారు. యేటా పొలాల అమవాస్య మరుసటి రోజున ఇక్కడ జాతర నిర్వహించడం అనవాయితీగా వస్తోంది.. బోడగుట్టపైన ఉన్న భవాని మాత ఆలయంలో ప్రజలు మొక్కలు తీర్చుకునేందుకు తరలివస్తుంటారు. జాతరకు మండల కేంద్రం నుండే కాకుండా ఆసిఫాబాద్, కెరమెరి మండలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారు.

హరితహారంలో భాగస్వాములు కావాలి



మొక్కలు నాటుతున్న సీఐ, తహసీల్దార్, విద్యార్థులు

రెబ్బెన: హరితహారం కార్యక్రమంలో అందరు భాగస్వాములు కావాలనీ సీఐ మదన్‌లాల్, తహసీల్దార్ రమేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్‌వీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చేపట్టిన హరితహారం కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలలో మొక్కలు పెంచినట్లయితే ఇంటి చుట్టు ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రహరీ గోడ చుట్టూ పూలు, పండ్ల మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశ్వరస్వామి, ప్రధానోపాధ్యాయులు డి.సంజీవ్‌కుమార్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'రైతులు సకాలంలో రుణాలు చెల్లించాలి'

వాంకిడి: తీసుకున్న రుణాలను రైతులు సకాలంలో చెల్లించాలని టీజీబీ మేనేజర్ అజీముద్‌హక్ సూచించారు. సోమవారం స్థానిక బ్యాంకులో రైతులకు పంట రుణాలు అందించన అనంతరం మాట్లాడారు. రైతులు తీసుకున్న రుణాలు ఏడాది దాటకముందు చెల్లిస్తే ఎలాంటి వడ్డీ ఉండదని చెప్పారు. రైతులకు అవగాహన లేకపోవడంతో తీసుకున్న రుణాలను ఏడాది దాటిన తరువాత చెల్లించడం వల్ల వడ్డీ కట్టాల్సివస్తుందని తెలిపారు. రైతులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన సూచించారు. గత ఏడాది టీజీబీ బ్యాంకు ద్వార 1586 మందికి పంట రుణాలు అందజేశామని అన్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు 1052 మందికి రూ.7.28 కోట్ల రుణాలు ఇచ్చామని చెప్పారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వాంకిడి: ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ఉచిత వైద్యశిబిరంతో పాటు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ మండల అధ్యక్షుడు వినోద్ తెలిపారు. ఈ వైద్య శిబిరానికి పల్స్ క్రిటికల్‌కేర్ మల్టీస్పెషాలిటీ ఆసుప్రతికి చెందిన వైద్యనిపుణులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. దీంతో పాటు జననీ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

ఆసిఫాబాద్ : ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫిర్యాదుదారులతో బాధ్యతాయుతంగా వ్యవహరించి పరిష్కారానికి సమష్టిగా కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి 11 మంది తమ తమ సమస్యలు ఎస్పీకి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ఎస్సైలు శివకుమార్, శ్యాంసుందర్, ఎస్పీసీసీ శ్రీనివాస్, పీఆర్వో మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బ్యాంకు ఉద్యోగుల సమ్మె

ఆసిఫాబాద్ రూరల్ : జిల్లాలో మంగళవారం బ్యాంకు ఉద్యోగులు సమ్మె చేపట్టనున్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ, విలీనం, నష్టాల్లో ఉన్న బ్యాంకుల మూసివేతను వ్యతిరేకిస్తూ మంగళవారం దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ బ్యాంకు ఉద్యోగుల సమ్మెలో భాగంగా సమ్మె చేపట్టనున్నారు.

ఉద్యోగులకు ఈ-లెర్నింగ్‌పై శిక్షణ

ఆసిఫాబాద్ రూరల్ : జిల్లాలోని 300 మంది అధికారులకు, ఉపాధ్యాయులకు ఈ నెల 29, 30, 31 తేదీల్లో మూడు రోజులు ఈ- లెర్నింగ్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు ముఖ్య ప్రణాళిక అధికారి కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజు వంద మంది చొప్పున మూడు రోజుల్లో 300 మందికి 15 అంశాలపై శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. ఈ శిక్షణ తరగతులు కాగజ్‌నగర్‌లోని జవహర్ నవోదయ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణకు ఎంపికైన ఆయా శాఖల అధికారులు, ఉపాధ్యాయులు సకాలంలో హాజరుకావాలన్నారు.

ప్రాణహిత కాలువలను పరిశీలించిన అడిషనల్ సీసీఎఫ్

బెజ్జూరు : బెజ్జూరు, పెంచికలపేట మండలాల్లోని ప్రాణహిత ప్రాజెక్టు కాలువలను సోమవారం రాష్ట్ర అడిషనల్ సీసీఎఫ్ శోభ ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. పెంచికలపేట మండలంలోని బొంబాయిగూడ వద్ద పెద్దవాగుపై చేపడుతున్న అక్విటేషన్ పనులు పరిశీలించి మాట్లాడారు. ప్రాణహిత ప్రాజెక్టు కాలువల నిర్మాణంలో ఏమేరకు అటవీ భూములు ముంపునకు గురవుతాయని అటవీ శాఖాధికారులను అడిగితెలుసుకున్నారు. భూమి ముంపు కలగడంతో వన్యప్రాణులకు ఎలాంటి హాని కలుగుతుందోనని పరిశీలించారు. వన్యప్రాణుల రాకపోకలకు ఎలాంటి అవరోధం కలగకుండా పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ ప్రాంతంలో వన్యప్రాణులకు అనుకూలమైన స్థలం కావడంతో వాటికి ఎలాంటి హానీ జరగకుండా చూడాలన్నారు. ఆమెవెంట అటవీ అధికారులు శర్వానన్, డీసీ చౌదరి, కౌషిక్ బె నర్జీ, ఎఫ్‌డీవో రవిప్రసాద్, రేంజ్ ఆఫీసర్‌లు రామ్మోహన్, నగవత్‌స్వామి, ఇంజనీరింగ్ అధికారులు విష్ణుప్రసాద్, శ్రీనివాస్, రామకృష్ణ, గోపీనాథ్ తదితరులు ఉన్నారు.



అటవీ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ సీసీఎఫ్ శోభ

నీలి విప్లవానికి నిరాశే...

- వర్షాలు లేక నిండని చెరువులు
- లక్ష్యానికి సగం దూరంలోనే మత్స్యశాఖ



(ఆంధ్రజ్యోతి, ఆసిఫాబాద్)

ప్రభుత్వం ఒకటి తలిస్తే.. వరుణుడు మరొకటి తలిచాడన్నట్లుగా వర్షాభావం రూపంలో చేప పిల్లల పెంపకానికి నీటిగండం ఎదురవుతోంది. జిల్లాలో ప్రస్తుతం ఎక్కడ చూసినా వట్టిపోయిన చెరువులు, కుంటలే దర్శనమిస్తున్నాయి. ఇప్పటివరకు ఈ సీజన్‌లో చెప్పుకో దగిన వర్షాపాతం నమోదుకాలేదు. కురిసిన వర్షాలు కనీసం నేలను తడపలేని అనావృష్టి పరిస్థితులు నెలకొన్నాయి. ఫలితంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీలి విప్లవం కార్యక్రమానికి ఆదిలోనే హంసపాదు ఎదురవుతోంది. చేపపిల్లల పెంపకంపై కోటిఆశలు పెంచుకున్న మత్స్యకారులకు వర్షాభావం నిరాశ నిస్పృహలకు గురిచేస్తోంది. జిల్లాలో నీలి విప్లవం కోసం రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా కార్యాచరణ తయారు చేసి మొత్తం 195 చెరువుల్లో, నాలుగు ప్రధాన రిజర్వాయర్లకు కార్యాచరణ రూపొందిందించింది. ప్రభుత్వం నిర్ణయించిన



వట్టివాగు ప్రాజెక్టు

ప్రకారం వీటిలో మొత్తం 1.04 కోట్ల చేప పిల్లలను జారవిడువాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి 35 నుంచి 40 ఎంఎం, 80 నుంచి 100 ఎంఎం చేప పిల్లలను జారవిడవాలని నిర్ణయించారు. అయితే జలవనరుల్లోకి నీరు చేరకపోవడంతో చేప పిల్లల పెం పకం సందిగ్ధంలో పడింది. ఓవైపు అదును దాటి పో తున్నా నీరురాక పోవడంతో ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యంలో 55 నుంచి 60 శాతం మినహా చేప పిల్లలను వదిలే పరిస్థితి లేదని మత్స్య సహకార అధికారులు, జాలర్లు చెబుతున్నారు. గుడ్డిలో మెల్ల అన్నట్లుగా జిల్లాలోని నాలుగు మధ్య తరహా రిజర్వాయర్లతో పాటు 30 పెద్ద చెరువుల్లో చేప పిల్లలకు పెంపకానికి అవసరమైన నీరు ఉన్నందున వాటిలో చేప పిల్లలను జారవిడవాలన్న ఆలోచనతో ఉన్నారు. ప్రస్తుత పరిస్థితులను బేరీజువేసి చూస్తే రిజర్వాయర్లు మినహా చెరువుల్లో చేపపిల్లల జారవేత సందేహమేనని అర్థమవుతోంది. ప్రస్తుతం వర్షాలు మళ్లీ తగ్గు ముఖం పట్టడంతో అధికారులు ఆందోళనతో ఉన్నారు. మరో వైపు చేప పిల్లల సరఫరా కాంట్రాక్టును దక్కించుకున్న బాలాజీ సీడ్‌ఫాం కూడా వర్షాభావ పరిస్థితులపై ఆందోళనతో ఉంది. సదరు సీడ్‌ఫాం వద్ద డిమాండ్‌కు సరిపడే స్థాయిలో విత్తనాలు అందుబాటులో లేకపోవడంతో సదరు కాంట్రాక్టర్ ఆంధ్రప్రాంతంలో సీడ్ ఫాంల నుంచి చేపపిల్లలను కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. పరిస్థితి మరో పదిహేను ఇరువై రోజుల పాటు ఇలాగే ఉంటే 45 చెరువులు, నాలుగు రిజర్వాయర్లలో మాత్రమే చేప పిల్లలను విడిచే అవకాశం ఉందని మత్స్యశాఖ వర్గాలు ఆంధ్రజ్యోతికి వెల్లడించాయి. అడపాదడపా వర్షాలు కురుస్తున్నందున చెరువుల్లో విత్తనాలు కలపడంపై సంబంధిత నీటి పారుదల శాఖ నివేదికలు అందిన తరువాతే ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. రిజర్వాయర్లలో 80 నుంచి 100 ఎంఎం చేప విత్తనాలకు సంబంధించి 45.88 లక్షలు, 46 చెరువుల్లో మరో 15 లక్షల చేపపిల్లలను జార విడిచేందుకు మాత్రమే కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ఇక మిగిలిన 40 లక్షలకు సంబంధించి వరుణుడిపైనే భారం వేసి ఆశలు వదిలేశారు.

ఇదీ ఈ ఏడాది లక్ష్యం...

ఈఏడాది నాలుగు రిజర్వాయర్లు, 155 గ్రామ పంచాయతీ చెరువులు, 39 మత్స్య శాఖ ఆధీనంలోని చెరువుల్లో కలిపి మొత్తం 1.04 కోట్ల చేపపిల్లలను జారవిడవాలని లక్ష్యంగా నిర్ణయించారు. తద్వారా 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండు వేల టన్నుల మత్స్య దిగుబడులను సాధించాలని సంకల్పించారు. ఇందుకు గాను రిజర్వాయర్‌లలో 47.88 లక్షలు జారవిడువాలని ప్రతిపాదించగా, చిన్నచెరువులు, మత్స్యశాఖ ఆధీనంలో చెరువుల్లో 56.745 లక్షల చేపపిల్లలను జారవిడవాలని ప్రతిపాదనలు తయా రుచేశారు. ఇందులో ప్రధానంగా చెరువుల్లో కట్లరకం చేపపిల్లలు 50 శాతం, రవు జాతికి చెందిన చేపపిల్లలు 25 శాతం, బంగారు తీగ రకానికి చెందిన 25 శాతం చేపపిల్లలను కలపాలని ప్రతిపాదించారు. అలాగే నాలుగు రిజర్వాయర్లలో 40 శాతం చొప్పున కట్ల, 50 శాతం చొప్పున రవు, 10 శాతం మెరిగే చేపలను కలపాలని సంకల్పించారు. తద్వారా గత ఏడాది హెక్టారుకు రెండువేల చొప్పున చేపపిల్లలను కలపగా ఈ ఏడాది దానిని హెక్టారుకు మూడువేలకు పెంచారు. గత ఏడాది సాధించిన 900 టన్నుల దిగుబడికి రెట్టింపు దిగుబడి సాధించాలని నిర్ణయించారు. ఇందు కు సంబంధించి జిల్లాలోని కుమరం భీం, వట్టివాగు, పీపీరావు, ఎన్టీఆర్ సాగర్‌ల పరిధిలో నమోదైన 31 మత్స్య సహకార సంఘాలతో పాటు కొత్తగా ఏర్పాటైన చెరువుల పరిధిలోని సహకార సంఘాలకు చెందిన సభ్యులకు పెద్దఎత్తున లబ్ధిచేకూర్చేందుకు కార్యచరణ సిద్ధంచేశారు. జిల్లాలో మొత్తం అన్ని సంఘాల పరిధిలో కలుపుకుని 1,182 మంది మత్స్యకార సభ్యులకు లబ్ధి చేకూర్చేలా ప్రణాళికలు తయారుచేసినట్లు చెబుతున్నారు.

వర్షాలు కురిస్తే లక్ష్యాన్ని చేరుకుంటాం

సాంబశివరావు

జిల్లా మత్స్య శాఖ అధికారి, కుమరం భీం జిల్లా



ప్రస్తుతం జిల్లాలో అనావృష్టి పరిస్థితులు నెలకొన్నాయి. నాలుగు రిజర్వాయర్లు, 15 మత్స్యశాఖ చెరువులు, మరో 15 గ్రామ పంచాయతీల పరిధిలోని పెద్దచెరువులు, మరో 16 మధ్య తరహా చెరువుల్లో తప్ప ఎక్కడా నీరు లేదు. జిల్లాలో మొత్తం 195 చెరువులు, కుంటలు, నాలుగు రిజర్వాయర్లలో 1.04 కోట్ల చేప పి ల్లలను విడువాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో రిజర్వాయర్లు, పెద్ద చెరువు ల్లో 60 లక్షలకు మించి చేప పిల్లలను జారవిడువ లేం. వర్షాలు సంవృద్ధిగా కురిసి చెరువులు నిండిన తరువాత నీటి పారుదల శాఖ ఇచ్చే నివేదికల ఆధారంగానే మిగితా చెరువుల్లో చేప పిల్లలను కలుపుతాం.

కన్నుల పండువగా కాడెడ్ల పండుగ

■ భక్తి శ్రద్ధలతో పూజలు ■ బసవన్నలతో ఊరూరా ర్యాలీలు



ఆసిఫాబాద్‌లో బసవన్నతో ఊరేగింపు

ఆంధ్రజ్యోతి, ఆసిఫాబాద్ : భూమి పుత్రుల సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించే ఎడ్ల పొలాల అమావాస్య పర్వదినాన్ని సోమవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఆసిఫాబాద్, రెబ్బెన, వాంకిడి, కెరమెరి, జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్, తిర్యాణి, కాగజ్‌నగర్, సిర్పూర్(టి), కౌటాల, చింతలమానెపల్లి, బెజ్జూరు, పెంచికలపేట, దహెగాం మండలాల్లో రైతులు ఆనందోత్సాహాలతో ఎడ్ల పొలాల అమావాస్య పండగను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ఏడాదంతా కష్టపడి తమసాగుకు సహకరించిన పశువులకు భక్తిశ్రద్ధలతో రుచికరమైన పిండివంటలు చేసి తినిపించారు. ఉదయం నుంచి బసవన్నలను శుభ్రంగా కడిగి కొమ్ములను రంగులతో అలంకరించారు. అనంతరం మధ్యాహ్నం నుంచి గ్రామాల్లో తమ ఎడ్లకు ఎలాంటి వ్యాధులు సంక్రమించకుండా కాపాడాలని వేడ్కొంటూ ఆలయాల చుట్టు ప్రదక్షిణలు చేయించారు. గ్రామస్థులంతా బసవన్నలతో ఒకే దగ్గరికి చేరి ఉత్సవాలు నిర్వహించారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాతా ప్రదర్శన

ఆసిఫాబాద్ : ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ కాలనీలో సోమవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాతా బృందం ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాజాతా ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హరితహారం, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, దళితబస్తీ, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ తదితర పథకాలపై పాటల, నాటిక ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు బాపు, ఇర్ఫాన్, కృష్ణ, సురేందర్, తిరుపతి, సమ్మన్న, సంధ్య, శిరీషలు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలపై కళాకారుల అవగాహన

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అనుకూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికేషన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు చేతికి అందుతాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్ననలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దుబాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): భాగస్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కలెక్టరేట్‌లో వినతుల వెల్లువ

మంచిర్యాల క్రైం: కలెక్టర్ కార్యాలయంలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిప్యూటీ కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఆయా మండలాలకు చెందిన ప్రజలు సమస్యలను ప్రజావాణిలో విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఇన్‌చార్జి కలెక్టర్ ప్రియాంక సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.


వినతులు స్వీకరిస్తున్న డిప్యూటీ కలెక్టర్, వినతిపత్రం ఇవ్వడానికి వచ్చిన సింగరేణి ఓసీపీ భూ నిర్వాసితులు

● చెక్కులు అందజేయాలని..

సింగాపురం ఓసీపీ నిర్వాసితులు 18 మంది చెక్కులను అంద జేయాలని కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్లకు సంబంధించిన చెక్కులు వచ్చాయని తమకు నోటీసులు అందినప్పటికీ చెక్కులను అందజేయడం లేదని వారు వాపోయారు.

ఆర్డీవోకు కలువకుండా కింద స్థాయి అధి కారులు కావాలనే చెక్కులను తమకు అందించడం లే దన్నారు. వినతి పత్రం అందించిన వారిలో నడిపెల్లి సత్యనారాయణ, పద్మ, సత్తయ్య, రాయలింగు, కిష్టయ్య, శంకరమ్మ, తదితరులు ఉన్నారు.

● గ్రామ సమస్యలను పరిష్కరించాలని..

భీమిని మండలంలోని చిన్న గుడిపేట నుంచి వడాల్ వరకు 4 కిలో మీటర్ల రోడ్డును నిర్మించాలని, వ్యవసాయ బోర్‌లకు విద్యుత్ లైన్ పొడగించి రైతులను ఆదుకోవాలని భీమిని సర్పంచ్‌భువనగిరి రజిత వినతి పత్రం అందజేశారు.

● ప్రజావాణి నిర్వహించాలని..

మంచిర్యాల జిల్లాకు బెల్లంపల్లి, తాండూర్, కాసిపేట, నెన్నెల, మండలాలు దూరంగా ఉన్నాయని, కలెక్టర్ ఫిర్యాదులను బెల్లంపల్లిలోనే ప్రజావాణి నిర్వహించాలని మర్చెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొలిపాక శ్రీవాస్ వినతి పత్రం అందజేశారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఆమరణదీక్ష

● టీయూడబ్ల్యూజే (ఐజేయూ)జిల్లా అధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి


మంచిర్యాలలో మాట్లాడుతున్న ప్రకాష్‌రెడ్డి

మంచిర్యాల రూరల్ : జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మంగళవారం నుంచి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆమరణ దీక్ష చేయనున్నట్లు టీయూడబ్ల్యూజే (ఐజేయూ)జిల్లా అధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి తెలిపారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడిచినప్పటికీ జర్నలిస్టులకు జిల్లాలో నేటి వరకు అక్రిడేషన్, హెల్త్ కార్డులు అందలేదని పేర్కొన్నారు. పలు మార్లు అక్రిడేషన్ కార్డుల విషయమై అధికారులకు తెలియజేసినప్పటికీ స్పందన కరువైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదిగో ఇస్తాం....ఇదిగో ఇస్తాం అంటూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి కేసీఆర్ జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లను అందించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసమే ఆమరణ నిరాహార దీక్ష చేయనునట్లు వివరించారు. జిల్లాలోని జర్నలిస్టులు దీక్షకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు మంగపతి చంద్రశేఖర్, సతీష్, లక్కాకుల శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సంపత్, సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్, వంశీకృష్ణ, దెబ్బటి తిరుపతి, గడ్డం సతీష్ యాదవ్, పూరేళ్ల లక్ష్మణ్, ముద్దం రవి, బిరుదుల దేవరాజు, సంతోష్, వినోద్ పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ ఉమ్మడి జిల్లా జట్టు ఎంపిక

మంచిర్యాల టౌన్: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సబ్‌జూనియర్ బాలుర హ్యాండ్‌బాల్ జట్టును సోమవారం మంచిర్యాలలో ఎంపిక చేశారు. స్థానిక సెవెన్‌హిల్స్ హైస్కూల్‌లో జరిగిన పోటీలను పాఠశాల కరస్పాండెంట్ భాగ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ పోటీలలో ఉమ్మడి ఆదిలాబాద్‌లోని 24 మండలాల నుంచి సుమారు 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. నైపుణ్యాన్ని ప్రదర్శించిన 16 మంది క్రీడాకారులతో పాటు ఐదుగురిని స్టాండ్‌బైలుగా ఎంపిక చేసినట్లు హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కనపర్తి రమేష్ తెలిపారు. కాగా ఎంపికైన జిల్లా జట్టు సెప్టెంబర్ 10 నుంచి 12 వరకు కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలో జరుగనున్న రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. పోటీల ప్రారంభోత్సవంలో జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రా జయ్య, పీఈటీ సంఘం అధ్యక్షుడు గో పాల్, కార్యదర్శులు బెల్లం శ్రీనివాస్, గాజు శ్రీనివాస్, నిర్మల్ జిల్లా హ్యాండ్‌బాల్ కన్వీనర్ పెంటన్న, కుమరంభీం జిల్లా కన్వీనర్ విష్ణు, పాల్గొన్నారు.

గోదావరి నిమజ్జన స్థలాన్ని పరిశీలించిన డీసీపీ

మంచిర్యాల క్రైం : పట్టణంలో గోదావరిలో గణేష్ నిమజ్జనం కోసం సోమవారం డీసీపీ జాన్‌వెస్లీ గోదావరి రోడ్డు, నదీ తీర ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో సుమారు 250కి పైగా గణేష్ మండపాల ఏర్పాటు, సుమారు వందకు పైగా భారీ గణేష్‌లను రాయపట్నం, గోదావరిఖని బ్రిడ్జి వద్ద నిమజ్జనం చేస్తారని అంచనా. చిన్న చిన్న విగ్రహాలను మంచిర్యాల నుంచే కాకుండా మందమర్రి, బెల్లంపల్లి నుంచి వచ్చే విగ్రహాలను కూడా నిమజ్జనం చేసేందుకు అనువుగా గోదావరిలో తాత్కాలికంగా రోడ్డు, దీపాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు డీసీపీ సూచించారు. అనంతరం దండేపల్లి మండలం గూడెం రాయపట్నం బ్రిడ్జి వద్ద నిమజ్జన స్థలాన్ని పరిశీలించారు. ప్రస్తుతం గోదావరిలో నీటి మట్టం తక్కువగా ఉందన్నారు. ఆయనతో పాటు ఎస్సై ఆకుల అశోక్, సిబ్బంది ఉన్నారు.

మీజిల్స్, రుబెల్లా టీకాలో మంచిర్యాల జిల్లాకు రెండో స్థానం

● కలెక్టర్ ఆర్వీ కర్ణన్

మంచిర్యాల క్రైం : మీజిల్స్, రుబెల్లా టీకాలు వేయుటలో రాష్ట్రంలోనే మంచిర్యాల జిల్లా రెండో స్థానంలో ఉందని కలెక్టర్ ఆర్వీ కర్ణన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 40 శాతం వాక్సినేషన్ పూర్తి చేశామన్నారు. మూడో విడత హరితహారం కార్యక్రమంలో జిల్లాలో 95 లక్షల మొక్కలు నాటడం లక్ష్యం కాగా ఇప్పటి వరకు 70 లక్షల 23 వేల మొక్కలు నాటామని తెలిపారు. 73.94 శాతం లక్ష్యాన్ని సాధించి రాష్ట్రంలో ఏడో స్థానంలో ఉన్నామని కలెక్టర్ తెలిపారు. మత్స్య శాఖ అభివృద్ధికి అనేక చర్యలతో పాటు నీల్వాయి. గొల్లవాగు, ఎల్లంపల్లి నీటి లభ్యత ఎక్కువగా ఉన్న చోట తప్పనిసరిగా మత్స్య సహకార సంఘాలు సంబంధిత ప్రజా ప్రతినిధులతో కలిసి చేప పిల్లలను వేసేటప్పుడు పంచాయతీ సెక్రెటరీ, విలేజ్ రెవెన్యూ అధికారి, వ్యవసాయ అధికారుల సమన్వయంతో చేప పిల్లలను వేయాలని అధికారులను ఆదేశించారు. వినాయక చవితి సందర్భంగా ఆయా చెరువుల్లో నిమజ్జనం అయ్యే ప్రదేశాలను గుర్తించి, సంబంధిత తహసీల్దార్, అధికారులతో కలిసి నీటి వనరుల ఏర్పాటు చేసుకోవాలన్నారు. గుడుంబా తయారీ కుటుంబాలను ఆదుకోవడానికి ఎక్సైజ్ సంక్షేమ శాఖ పూర్తి స్థాయిలో తగు ప్రణాళికలు తయారు చేసుకొని లక్ష్యం సాధించాలన్నారు. వ్యవసాయ ఉద్యాన వన పంటలు, పండ్ల ఉత్పత్తి కూరగాయాలు పండించే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ప్రియాంక, ఆర్డీఓ శ్యామలాదేవి, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్వీ కర్ణన్

కార్మికులకు పదోన్నతి పత్రాల పంపిణీ

జైపూర్ : శ్రీరాంపూర్ ఏరియా పరిధి ఇందారం 1ఏ భూగర్భ గనిలో ఏడు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న అండర్ గ్రౌండ్ కార్మికులతో పాటు ఎనిమిదేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న సర్ఫేస్ గని కార్మికులకు పదోన్నతుల పత్రాలు పంపిణీ చేశారు. సోమవారం ఉదయం ఇందారం 1ఏ గని ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురికి సర్వీస్ లింక్డ్ ప్రమోషన్ కాపీలను గని మేనేజర్ ఓదెలు అందజేశారు. కార్యక్రమంలో రక్షణాధికారి అజయ్‌కుమార్, డిప్యూటీ మేనేజర్ రమేశ్, సంక్షేమాధికారి ప్రకాశ్‌రావు, డిప్యూటీ మేనేజర్ ఖమ్రొద్దీన్ పాల్గొన్నారు.

'బీసీ కార్మికులు నాయకులుగా రాణించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వర్‌రావు

శ్రీరాంపూర్: సింగరేణి బీసీ కార్మికులు నాయకులుగా రాణించాల్సిన అవసరం ఉందని సింగరేణి బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. సోమవారం శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సింగరేణి బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో 65శాతం బీసీ ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారని, కానీ బీసీ సంఘాలకు నాయకత్వం వహించడంలో వెనుకబడుతున్నారని పేర్కొన్నారు. బీసీ వెల్ఫేర్ సొసైటీని సింగరేణి వ్యాప్తంగా విస్తరించి బలోపేతం చేయడానికి బీసీ ఉద్యోగులు, కార్మికులు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో సింగరేణి బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వెంకట్రావ్, కేంద్ర కమిటీ సభ్యుడు రాజేంద్రప్రసాద్, కన్వీనర్ పుప్పాల సత్యనారాయణ, కోకన్వీనర్ బాబురావు, రాళ్లబండి రాజన్న, బిక్షపతి, నీలం సదయ్య, గోవర్దన్, రమేష్ పాల్గొన్నారు.

ప్రమాదాలు జరిగితే తప్ప స్పందించరా.?

● హెచ్‌ఎంఎస్ ఉపాధ్యక్షుడు పేరం రమేష్

శ్రీరాంపూర్: గనుల్లో ప్రమాదాలు జరిగితే తప్ప అధికారులు, గుర్తింపు సంఘం నాయకులు స్పందించడం లేదని హెచ్ఎంఎస్ ఉపాధ్యక్షుడు పేరం రమేష్ పేర్కొన్నారు. సోమవారం ఆయన శ్రీరాంపూర్‌లోని హెచ్ఎంఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సింగరేణిలో ప్రమాదాలు సంభవించినప్పుడే అధికారులు, గుర్తింపు సంఘం నాయకులు హడావుడి చేస్తున్నారే తప్ప కార్మికుల బాగోగులు పట్టించుకోవడంలో శ్రద్ధ చూపడం లేదని పేర్కొన్నారు. ప్రమాదాలకు కారకులైన వారిని వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. సమావేశంలో నాయకులు తిరుపతిగౌడ్, కాల్వ శ్రీనివాస్, రాజమల్లు, అశోక్ పాల్గొన్నారు.

కార్మిక బిడ్డల సంఘం నాయకుల అరెస్టు

శ్రీరాంపూర్: సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కార్మిక బిడ్డల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ ముట్టడిని సోమవారం పోలీసులు అడ్డుకుని కార్మిక బిడ్డల సంఘం నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కార్మిక బిడ్డల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రోళ్ల నరేష్, అంబాల రాజ్‌కుమార్ మాట్లాడుతూ సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చిన తర్వాతే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నూనె రమేష్, కార్యనిర్వాహక కార్యదర్శి మల్లారపు రమేష్, చిట్యాల నరేష్, ఆకుల రమేష్, నాగరాజు, బొడ్డున శ్రీనివాస్, చిలువేరు మల్లేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఈఅండ్ఎం ఇంజినీర్లకు శిక్షణా తరగతులు ప్రారంభం

యైటింక్లయిన్‌కాలనీ: ఇటీవల ఈఅండ్ఎం ఇంజనీర్లుగా ఎంపికైన అభ్యర్థులకు సోమవారం నిమ్ శిక్షణా తరగతులను జీఎం విజయబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా జీఎం మాట్లాడారు. సంస్థ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కొత్తగా వచ్చే టెక్నాలజీపై అవగాహన పెంపొందించుకుంటే పనితనం మెరుగుపడుతుందన్నారు. విధినిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ కార్మికులతో స్నేహభావంతో మెలగాలని జీఎం సూచించారు. శిక్షణా తరగతుల్లో చెప్పే అంశాలను పూర్తిగా అవగతం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం రవీందర్, నిమ్ డీజీఎం అశోక్‌చందర్‌రెడ్డి పాల్గొన్నారు.

'ట్రేడ్స్‌మెన్ సమస్యలను పరిష్కరించడంలో విఫలం'

మందమర్రి : ట్రేడ్స్‌మెన్ సమస్యలను పరిష్కరించడంలో గుర్తింపు సంఘం విఫలమైందని ఏఐటీ యూసీ బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, ట్రేడ్స్‌మెన్ నాయకులు రాందాస్ విమర్శించారు. సోమవారం వారు ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ గుర్తింపు సంఘంగా టీబీజీకేఎస్ ఎన్నికైనా నాటి నుంచి ఏ ఒక్క హక్కైనా సాధించిందా అని ధ్వజమెత్తారు. నేడు మందమర్రిలోని తమ యూనియన్ కార్యాలయంలో ట్రేడ్స్‌మెన్ సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, అదనపు కార్యదర్శి శేషయ్యలు హాజరవుతున్నారని తెలిపారు.

'సింగరేణి' ఎన్నికలకు మోగిన నగారా

● గుర్తింపు సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల ● అక్టోబర్ 5న పోలింగ్.. అదే రోజు ఓట్ల లెక్కింపు

(ఆంధ్రజ్యోతి-మంచిర్యాల/గోదావరిఖని): సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలకు సైరన్ మోగింది. ఈమేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ హెచ్ఎం శ్యాంసుందర్ సోమవారం షెడ్యూల్ విడుదల చేశారు. సంస్థ చరిత్రలో ఇది ఆరో గుర్తింపు సంఘం ఎన్నికలు కావడం విశేషం. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 5న సింగరేణి విస్తరించిన కుమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని 12 ఏరియాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ జరుగుతుంది. అదే రోజు ఏరియాల పరిధిలో లెక్కింపు ప్రారంభించి, ఫలితాలు వెల్లడిస్తారు.

● ఈ నెల 30న ఓటర్ జాబితా..

ఈ నెల 30న అన్ని సంఘాలకు ఓటర్ జాబితా అందజేస్తారు. వచ్చే అభ్యంతరాలపై సెప్టెంబర్ 9న ఎన్నికల అధికారి తుదినిర్ణయం తీసుకుంటారు. 13న తుది ఓటర్ జాబితా ప్రకటిస్తారు. అనంతరం సెప్టెంబర్ 14 నుంచి 16 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 19న ఉపసంహరణకు అవకాశమిస్తారు. 20న పరిశీలన అనంతరం, అదే రోజు గుర్తులు కేటాయిస్తారు.

● సమావేశాన్ని బహిష్కరించిన సీఐటీయూ..

గుర్తింపు సంఘం ఎన్నికలకు సంబంధించి, డీసీఎల్‌సీ వద్ద జరిగిన సమావేశంలో హెచ్ఎంఎస్ నుంచి రియాజ్‌అహ్మద్, దశరథం, ఐఎన్‌టీయూసీ నుంచి జనక్ ప్రసాద్, నర్సింహారెడ్డి, ఏఐటీయూసీ నుంచి గట్టయ్య, సీతారామయ్య, బీఎంఎస్ నుంచి సూర్యనారాయణ, మాదవనాయక్, టీబీజీకేఎస్ నుంచి వెంకట్రావ్, మల్లయ్య, ఐఎఫ్‌టీయూ నుంచి సాదినేని వెంకటేశ్వర్‌రావు, కృష్ణ పాల్గొన్నారు. ఈ సమావేశానికి హాజరైన సీఐటీయూ నాయకులు సమావేశాన్ని బహిష్కరించారు. కోడ్ ఆఫ్ డిసిప్లిన్‌లో మార్పులు లేకుండా ఎన్నికలు నిర్వహించడాన్ని నిరసిస్తూ సీఐటీయూ ప్రతినిధులు సోమవారం ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన సమావేశాన్ని బహిష్కరించారు. సమావేశాన్ని సీఐటీయూ బహిష్కరించింది. ఈ మేరకు సంఘం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజుగోపాల్ ఈ విషయాన్ని ప్రకటించి బయటకు వెళ్లిపోయారు.

● నేటి నుంచి ఎన్నికల కోడ్..

సింగరేణిలో ఎన్నికల నగారా మోగడంతో సంస్థలో



కార్మిక ప్రయోజనాలకు సంబంధించిన ఎలాంటి నిర్ణయాలు తీసుకునే అవకాశం లేకుండా పోయింది. కార్మికులను ప్రలోభ పెట్టే సర్క్యులర్లు, విధానాలను అటు యాజమాన్యం, ఇటు ప్రభుత్వం ప్రకటించే అవకాశాలు లేకుండా పోయింది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో అక్టోబర్ 5న ఎన్నికలు ముగిసే వరకు 45రోజుల పాటు ఎలాంటి ప్రయోజనాలు చేకూర్చే అవకాశాలు లేకుండా పోయాయి. దీంతో సింగరేణిలో ప్రధాన డిమాండ్ అయిన డిపెండెంట్ ఉద్యోగాలపై ప్రభుత్వం కూడా ఎలాంటి నిర్ణయం ప్రకటించే అవకాశం లేకుండా పోయింది. ఈ పరిణామం గుర్తింపు సంఘం ఎన్నికలపై తీవ్రంగా పడనున్నది.

● కార్మిక సంఘాల రాతరాయనున్న 57వేల మంది నల్లసూరీలు..

సింగరేణి సంస్థలో 57300మంది కార్మికులు మాన్ అండ్ రోల్‌లో ఉన్నారు. అక్టోబర్ 5న జరుగనున్న ఎన్నికల్లో వీరంతా ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. సింగరేణిలోని జాతీయ, ప్రాంతీయ, విప్లవ కార్మిక సంఘాల రాత ఈ 57వేల మంది కార్మికుల చేతుల్లో ఉంది. ఎవరిని గుర్తిస్తారు, ఎవరిని తిరస్కరిస్తారో తేలనున్నది. 30వేల ఓట్లు సంపాదించుకునే శక్తి ఉన్న కార్మిక సంఘం గుర్తింపు పొందే అవకాశం ఉన్నది.

● 10శాతం కొత్త ఓటర్లు..

సింగరేణి సంస్థలో గడిచిన మూడేళ్లలో ఐదువేల నుంచి ఆరువేల మంది కొత్తగా ఉద్యోగులుగా, కార్మికులుగా చేరారు. 12వేల మంది వరకు గత ఎన్నికల నుంచి ఈ ఎన్నికల సమయం ఐదేళ్లల్లో పాత కార్మికులు రిటైర్డ్ అయ్యారు. 57వేల మంది ఉన్న సింగరేణి కార్మికుల్లో 10శాతం కొత్త ఉద్యోగులే ఉన్నారు. గుర్తింపు ఎన్నికల్లో ఈ ఓటర్లే కీలకం కానున్నారు.

● ప్రస్తుతం సంఘాల పరిస్థితి..

2012లో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో మూడు జాతీయ సంఘాలకు ప్రాతినిధ్య హోదా, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి గుర్తింపు హోదా దక్కింది. ఆర్-3, కొత్తగూడెం, భూపాలపల్లి, శ్రీరాంపూర్, మందమర్రి ఐదు డివిజన్‌లలో ప్రాతినిధ్య సంఘంగా గెలిచి మొత్తం సింగరేణిలో టీబీజీకేఎస్ గుర్తింపు సంఘంగా గెలిచింది. కాగా జాతీయ కార్మిక సంఘాలు అయిన హెచ్ఎంఎస్ ఆర్జీ-1, ఆర్జీ-2లో, ఏఐటీయూసీ ఇల్లందు, బెల్లంపల్లిల్లో, ఐఎన్‌టీయూసీ కార్పొరేట్, మణుగూరు డివిజన్‌లలో గెలిచి ప్రాతినిధ్య సంఘాలుగా ఉన్నాయి. అక్టోబర్ 5 ఎన్నికల్లో ఎవరి పరిస్థితి ఏమవుతుందో చూడాలి.

● 17సంఘాలకు పోటీ చేసే అర్హత..

అక్టోబర్ 5న సింగరేణిలో ఆరోసారి జరుగనున్న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో పోటీ చేసేందుకు 17 కార్మిక సంఘాలకు అర్హత దక్కింది. ఇందులో ఐదు జాతీయ కార్మిక సంఘాలు హెచ్ఎంఎస్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, బీఎంఎస్‌లతో పాటు విప్లవ కార్మిక సంఘాలు ఐఎఫ్‌టీయూ, ఏఐఎఫ్‌టీయూ, ప్రాంతీయ సంఘాలు టీబీజీకేఎస్, గని కార్మిక సంఘం తదితర మొత్తం 17 సంఘాలకు ఈ ఎన్నికల్లో పోటీ చేసే అర్హత ఉంది.

● అవే సంఘాలు... అదే పోటీ..

సింగరేణిలో రెండు దశాబ్దాల క్రితం ప్రారంభమైన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు అక్టోబర్ 5న ఆరోసారి జరుగనున్నాయి. 1998 తొలి ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సాధించింది. అప్పుడు ఎన్నికల కాల పరిమితి రెండేళ్లుగా ఉంది. తిరిగి 2001లో రెండోసారి జరిగిన ఎన్నికల్లో కూడా ఏఐటీయూసీనే విజయం సాధించింది. 2004 ఎన్నికల సమయంలో కోడ్ ఆఫ్ డిసిప్లిన్‌లో అన్ని కార్మిక సంఘాల అనుమతితో మార్పులు చేశారు. ఎన్నికల కాలపరిమితిని నాలుగేళ్లకు పొడిగించారు. 2004లో మూడవ సారి సింగరేణిలో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ విజయకేతనం ఎగురవేసింది. నాలుగవ సారి 2008లో ఏఐటీయూసీ తిరిగి విజయఢంకా మోగించింది. 2012లో ప్రాంతీయవాద ప్రత్యేక పరిస్థితుల్లో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం గెలిచింది.

'పోరాటాల అణిచివేతకు ప్రభుత్వాల కుట్ర'

మంథని(రామగిరి): దేశంలోని కార్మికుల హక్కుల సాధన కోసం చేపడుతున్న పోరాటాలను అణివేతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ నర్సింహా రెడ్డి ఉద్ఘాటించారు. సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని సెంటినరీకాలనీ కమ్యూనిటీహాల్‌లో నిర్వహించిన సీఐటీయు 14వ రాష్ట్ర మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వాలను కట్టడి చేయాలంటే క్షేత్రస్థాయిలో బలమైన క్యాడర్‌తో పాటు ఐక్యతతో ముందుకు వెళ్లాలని సూచించారు. సింగరేణి సమస్యలు పరిష్కారం చూపకుండానే ఎన్నికల్లో వెళ్లడం పాలకుల నైజాన్ని తెలుపుతుందన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. సీఐటీయు ఆర్జీ-3 సెక్రటరీ కొంరయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మహా సభకు రాష్ట్ర నాయకులు



మాటాడుతున్న నర్సింహారెడ్డి

రాజారావు, సాయిబాబు, నర్సింహారావు, కొమురయ్య, మొగిళి, శ్రీనివాస్, వెంకటస్వామి,రామస్వామి,రాజన్న, రఘు, సదయ్య, నరహరి,వెంకన్న, హన్మంతు పాల్గొన్నారు.

ఆర్కె-5బీ గనిని సందర్శించిన టీబీజీకేఎస్ నాయకులు

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని ఆర్కె-5బీ గనిని సోమవారం టీబీజీకేఎస్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్కె-5బీ గనిలోని 3,4వ సీమ్ డిస్ట్రిక్టులను టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, నాయకులు బంటు సారయ్య, మహిపాల్‌రెడ్డి తదితరులు కలిసి పరిశీలించి 3వ సీమ్ టన్నల్‌లో ఆదివారం తెల్లవారు జామున జరిగిన ప్రమాదంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సురేందర్‌రెడ్డి రెండో సీమ్‌లో విధులు నిర్వహిస్తున్న కార్మికులను కలుసుకుని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు నీలం సదయ్య, మల్లారెడ్డి, నర్సింగరావు, నెల్కి మల్లేష్, సత్యనారాయణ, లక్ష్మణ్, సరోత్తంరెడ్డి, భీమయ్య, యాదగిరి, బాపురావు, మల్లేష్, నర్సయ్య, ఎల్లయ్య, అప్పయ్య, మురళీకృష్ణ, ఎల్లయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం హెడ్డాఫీస్ ముట్టడి

శ్రీరాంపూర్: జేఎంఈటీల సమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెంలోని హెడ్డాఫీసును ముట్టడిస్తామని ఏఐటీయూసీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం శ్రీరాంపూర్‌లో జరిగిన జేఎంఈటీల సమావేశంలో ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు వై.గట్టయ్య, సీతారామయ్య, అదనపు ప్రధాన కార్యదర్శి భానుదాసు పాల్గొని మాట్లాడారు. జేఎంఈటీల పైచదువుల కోసం ఎన్ఓసీ ఇవ్వాలని, అలాగే జేఎంఈటీ అపాయింట్‌మెంట్ అయ్యే నాటికి ఏదైనా ఉన్నత చదువులో ఉన్నట్లయితే వారికి ఎన్ఓసీ ఇచ్చి చదువు కొనసాగేలా చూడాలన్నారు. అనంతరం అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య సమక్షంలో 75మంది బదిలీ వర్కర్లు ఏఐటీయూసీలో చేరడంలో వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య, కార్యదర్శి బాజీసైదా, ట్రేడ్స్‌మెన్ ఇన్‌చార్జి వేణుమాధవ్, లచ్చయ్య, మల్లేష్, దాడి రాజయ్య, శ్రీరాములు, బూర్ల విక్రమ్, సదానందం, వెంకటేశ్వర్‌రావు, నర్సయ్య, రాజేందర్, సారేందర్ పాల్గొన్నారు.

బతుకులు ఆగమాగం...

● ఫోర్‌లైన్ రోడ్డుతో ఉపాధి కరువు ● రోడ్డున పడనున్న 150 కుటుంబాలు

రెబ్బెన : మంచిర్యాల నుంచి చంద్రాపూర్ వరకు చేపడుతున్న ఫోర్‌లైన్ రోడ్డు విస్తరణ పనులు రెబ్బెన మండల కేంద్రంలోని వ్యాపారులకు శాపంగా మారింది. ఏళ్లకుపైగా జీవనోపాధి పొందుతున్న చిరువ్యాపారులు ఉపాధి అవకాశాలు కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి నెలకొంది. వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకుని కేంద్రప్రభుత్వం తెలంగాణ-మహారాష్ట్రల మధ్య రాకపోకలకు అనుకూలంగా ఉన్న ఈ రోడ్డును నాలుగు రోడ్లతో విస్తరించడానికి నిధులు మంజూరు చేశారు. సర్వే పనులను యుద్ధప్రాతిపాదికన చేపడుతున్నారు. రోడ్డు విస్తరణతో వాహనాల రాకపోకలకు ఎంతో సౌకర్యంగా



రెబ్బనలో రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు

ఉంటుందని వాహనదారులు హర్షంవ్యక్తం చేస్తున్నారు. అయితే దశాబ్దాల తరబడి ఈ రోడ్డు పక్కన చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్న కుటుంబాలు మాత్రం ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫోర్‌లేన్ నిర్మాణ పనులు ఏర్పాటు చేస్తునే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడంతో పాటు నష్టపరిహారం ఇప్పించాలని వ్యాపారులు అధికారులను కోరుతున్నారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న ఖాళీ స్థలంలో 40 ఏళ్లుగా సుమారు 150 మందికి పైగా చిరు వ్యాపారాలు ఏర్పాటుచేసుకుని తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. పాన్‌టేలాలు, ఫొటో స్టూడియోలు, జిరాక్స్ సెంటర్లు, హోటళ్లు, టీ కొట్టు, వెల్డింగ్ షాపులు, సర్వీసింగ్ సెంటర్లు, హెర్‌సెలూన్లు వంటి దుకాణాలు ఏర్పాటు చేసుకుని బతుకు వెళ్లదీస్తున్నారు. 40 సంవత్సరాల క్రితం సింగల్ రోడ్డుగా ఉన్న సమయంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్నా ఖాళీ స్థలాలలో ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి నిమిత్తం ఇక్కడకు వచ్చిన పలువురితో పాటు స్థానికులు చిన్నచిన్న అడ్డాలు ఏర్పాటుచేసుకుని వ్యాపారాలు మొదలు పెట్టారు. ఇక్కడ బస్టాండుతో పాటు ఆసిఫాబాద్‌రోడ్డు రైల్వేస్టేషన్ ఉండడంతో ప్రయాణికులతో ఎప్పుడు రద్దీగా ఉంటూ వ్యాపారాలు స్థిరపడ్డాయి. అయితే 1986లో ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా మారుస్తూ వ్యాపారస్తులను వెనకకు జరిపారు. అప్పటి అధికారులు చిరు వ్యాపారులకు స్థలాలను కేటాయించారు. అనంతరం 2015లో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆర్ అండ్‌బీ అధికారులు రోడ్డు మధ్య నుంచి 60 ఫీట్ల దూరంలో రోడ్డుకు ఒకవైపు డ్రైన్ నిర్మాణం చేపట్టారు. ఆ సమయంలోనే చాలా మంది వ్యాపారులు ఆర్థికంగా నష్టపోయారు. ఆర్థిక స్థోమత లేనప్పటికీ అప్పులు చేసి మరీ పక్కా షాపుల నిర్మాణాలు చేపట్టారు. షాపుల నిర్మాణాలు చేపట్టి రెండు సంవత్సరాలు కాకముందే ఫోర్‌లెన్ రోడ్డు నిర్మాణ పనులు వస్తుండడంతో తమ పరిస్థితి ఏమిటని వ్యాపారులు ఆందోళనవ్యక్తంచేస్తున్నారు.

ముందు నుయ్యి...వెనక గొయ్యి..

మండల కేంద్రంలోని చిరు వ్యాపారుల పరిస్థితి ముందు నుయ్యి వెనక గొయ్యి అన్న చందంగా మారింది. దుకాణ సముదాయాలకు ముందు భాగంలో ఆర్‌ఆండ్‌బీ రోడ్డు ఉండగా వెనక భాగంలో రైల్వేకు సంబంధించిన భూములు ఉన్నాయి. దీంతో ఫోర్‌లెన్ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా షాపులు ఎదుట భాగంలో కోల్పోతే కనీసం వెనకకు జరిగే పరిస్థితి లేకుండాపోయింది. నేషనల్ హైవే అధికారులు ఇప్పటికే రోడ్డు హద్దులను ఏర్పాటు చేశారు. వారి లెక్కల ప్రకారం రోడ్డు మధ్య నుంచి గ్రామాల్లో 75 ఫీట్లు, గ్రామాల అవతల 100 ఫీట్ల దూరం వరకు ఫోర్‌లెన్ కోసం స్థలాలను తమ ఆధీనంలోకి తీసుకోనున్నారు. ప్రస్తుతం మండల కేంద్రంలోని అన్ని దుకాణ సముదాయాలు రోడ్డు మధ్యలో నుంచి 60 నుంచి 65 ఫీట్ల దూరంలో నిర్మించి ఉన్నాయి. రోడ్డు విస్తర్ణ పనులు ప్రారంభమైతే 75 ఫీట్ల దూరంలో షాపులను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. షాపులకు వెనకవైపు రైల్వే భూమి ఆనుకుని ఉండటంతో వెనక వైపునకు షాపులను జరుపుకునే పరిస్థితి లేదు. నేషనల్ హైవే అధికారులు ఖచ్చితంగా 75 ఫీట్ల స్థలం తీసుకుంటే ఒక్కో షాపునకు కనీసం 5 ఫీట్ల స్థలం మిగిలేలా కనిపించటం లేదు. దీంతో షాపులనే నమ్ముకుని జీవిస్తున్న తమకు రోడ్డు విస్తరణ పేరిట అన్యాయం చేస్తే ఊరుకోబోమని వ్యాపారులు పేర్కొంటున్నారు.

ఆదుకోని 59 జీవో ..

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణలో భాగంగా జీవో 59 విడుదల చేసింది. దీంతో మండల కేంద్రంలోని చిరు వ్యాపారులకు ఈ జీవోతో న్యాయం జరగుతుందనే ఉద్ధేశంతో అధికారులకు దరాఖాస్తులు చేసుకున్నారు. అధికారులు సైతం ఆ స్థలాలపై విచారణ జరిపి ఎవరెంత మొత్తంలో నగదు చెల్లించాలనే విషయాలను తెలిపారు. దీంతో స్పందించిన సుమారు 100 మంది వ్యా పారులు జీవో 59 కింద పట్టాల కోసం ప్రభుత్వం సూచించిన ప్రకారం డీడీలు సైతం కట్టి రెవెన్యూ అధికారులకు అందించారు. అయిన వారికి న్యాయం జరగకుండా పోయింది. పట్టాలు చేతికి అందితే కనీసం రోడ్డు విస్తరణ సమయంలో కోల్పోతున్న షాపులకు అయినా పరిహారం అందే అవకాశం ఉండేది. గత సంవత్సరమే డ్రైన్ ఏర్పాటుచేసే సమయంలో ఒక్కో వ్యాపారి షాపు పూర్తిగా ధ్వంసం కాగా ప్రభుత్వం నుంచి నయాపైసానైనా పరిహారం అందలేదు. ప్రస్తుతం ఫోర్‌లైన్ నిర్మాణ పనులతో షాపులు పూర్తిగా పోయే అవకాశం ఉండటంతో తమ బతుకే ప్రశ్నార్థకంగా మారబోతోందని చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బైపాస్‌లో రోడ్డు నిర్మాణం చేపట్టాలి

బి.సత్యనారాయణ, స్థానిక నాయకుడు



రెబ్బెన మండల కేంద్రం నుంచి వెళుతున్న ఫోర్‌లెన్ రోడ్డు నిర్మాణ పనులను బైపాస్‌లో చేపట్టాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించాలి. గ్రామం మధ్యగా వెళ్తున్న రోడ్డును విస్తరిస్తే రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిరు వ్యాపారులతో పాటు పలువురు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. ఇప్పటికే రెండుసార్లు చేపట్టిన రోడ్డు విస్తరణ ఎంతోనష్టపోయారు.

మిగిలిన స్థలాలకు పట్టాలు ఇవ్వాలి..

కె.సునీల్‌కుమార్, సునీల్ కమ్యూనికేషన్స్



ఫోర్‌లెన్ రోడ్డు నిర్మాణ పనుల కారణంగా షాపులను కోల్పోతున్నాం. అందుకు జరిగే నష్టపరిహారాన్ని ప్రభుత్వం అందించాలి. అంతేకాకుండా మిగిలిన కొద్ది పాటి స్థలాలకైనా పట్టాలు ఇవ్వాలి. సంవత్సరాల తరబడి ఉంటునప్పటికీ ఇప్పటికీ స్థలాలకు, షాపులకు సంబందించి ఎలాంటి ఆధారాలు లేవు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

ప్రభుత్వం ఆదుకోవాలి...

ఓం ప్రకాశ్ టాంక్, మెడికల్ స్టోర్ నిర్వాహకుడు



ఫోర్‌లెన్ రోడ్డు నిర్మాణం కారణంగా 40 సంవత్సరాలుగా పొందుతున్న ఉపాధి అవకాశాలు కోల్పోతున్నాం. ఇప్పటికీ రెండుసార్లు షాపును వెనకకు జరిపే క్రమంలో ఆర్థికంగా నష్టపోయాం. షాపులు పోయే ప్రతి ఒక్కరిని ప్రభుత్వమే ఆదుకోవాలి. ప్రతీ షాపునకు మార్కెట్ ధరలను అనుగుణంగా పరిహారం అందించి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలి.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ చంపాలాల్

ప్రజా ఫిర్యాదులకు సత్వరమే స్పందించాలి

కలెక్టర్ చంపాలాల్

ఆసిఫాబాద్ రూరల్ : ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే స్పందించాలని కలెక్టర్ చంపాలాల్ అన్నారు. సోమవారం ప్రజాఫిర్యాదుల విభాగం సందర్భంగా కలెక్టర్ సమావేశ మందిరంలో జి ల్లాలోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుల పై ఆయాశాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన ఇరుకుల ప్రసాద్ మరికొంత మందికి 1995లో గొడవెల్లి శివారులోని సర్వేనెం. 98/40లో భూమలు ఇస్తూ పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వగా నేటికీ భూమలు చూపెట్టలేదని కలెక్టర్‌కు వినతిసమర్పించారు. వాంకిడి మండలం ఖమాన గ్రామానికి చెందిన నరేష్ ఉపాధి అవకాశం కల్పించాలని, దహెగాం మండలం కొంచవెల్లి గ్రామానికి చెందిన రాజేష్ తాను సర్వేనెం. 314లోని పొరంపొకు భూమిలోని 10 ఎకరాలలో టేకు చెట్లు పెంచుకోవడానికి అను మతి ఇవ్వాలని, ఆసిఫాబాద్ మండం అప్పపెల్లి గ్రామానికి చెందిన లక్ష్మి తన వితంతు పింఛను ఇప్పించాలని కోరారు.

ట్రై సైకిల్ మంజూరు చేయాలి...

కాగజ్‌నగర్ పట్టణం ద్వారకనగర్‌కు చెందిన రాజు ట్రై సైకిల్ మంజూరు చేయాలని వేడుకున్నారు. వాంకిడి మండలం ఖమాన గ్రామానికి చెందిన సంగీత తన భర్త ఆస్తిలో వాటా ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. కౌటాల మండలం పార్డీ గ్రామానికి చెందిన జ్ఞానేశ్వర్ తన తండ్రి రెండు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇప్పటివరకు అభయహస్తం, ఎల్‌ఐసీ డబ్బులు రాలేదని తెలిపారు. చింతలమానేపల్లి మండలం రన్‌వెల్లి గ్రామానికి చెందిన భూసమస్య గురించి, రెబ్బెన మండలం గంగాపూర్‌కు చెందిన భారతమ్మ పహనీలో తన పేరు సరిచేయుట గురించి, కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన నాగమణి కాగజ్‌నగర్, కౌటాల మండలాల్లోని కెజీబీవీ పాఠశాలల్లోని విద్యార్థులు యూనిఫాం కుట్టుటకు ఆనుమతి ఇవ్వాలని కోరారు. దహెగాం మండలం కొంచవెల్లి గ్రామానికి చెందిన చిప్ప రాజేష్ భూ సమగ్ర సర్వేకు ఇతర మండలాల రెవెన్యూ ఆధికారులను నియమించాలని, గ్రామపంచాయితీలలో పనిచేస్తున్న సిబ్బందికి కనీస వేతనం, అర్హులైన వారిని రెగ్యూలర్ చేయాలని గ్రామపంచాయితీ ఉద్యోగుల సంఘం జిల్లా ఆధ్యక్షకార్యదర్శులు గడ్డల వెంకటేశం, బాబాజీలు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశోక్‌కుమార్, స్పెషల్ డిప్యూటీకలెక్టర్‌రాథోడ్ రమేష్, డీఆర్‌డీఓ శంకర్, సీపీఓ కృష్ణయ్య పాల్గొన్నారు.

రుణం ఇవ్వడంలేదు...

మాడిపల్లి స్వాతి, గంగాపూర్, రెబ్బెన



నా భూములు కౌటాల మండలంలో ఉన్నాయి. ఖరీఫ్ రుణం కోసం ముత్యంపేట తెలంగాణ గ్రామీణ బ్యాంకుకు వెళితే ఇవ్వడానికి మేనేజర్ నిరాకరిస్తున్నారు. రుణం ఇప్పించాలని మనవి.

బదిలీ చేయండి

తిరుపతయ్య, ఉపాధ్యాయుడు, గిర్‌వెల్లి, కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ మండలం గిర్‌వెల్లి మండల పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాను. కాగజ్‌నగర్ మండలం నుంచి సుమారు 40 నుంచి 50 కి.మీ దూరం ఉంది. రవాణా సౌకర్యంలేదు. ఇబ్బందులకు గురవుతున్నాను. నేను నా భార్య అంధులం. కాగజ్‌నగర్ సమీప పాఠశాలకు బదిలీ చేయాలి.

నాగులవాయిలో గ్రామసభ

బెజ్జూరు : మండలంలోని నాగులవాయి గ్రామంలో సోమవారం బెజ్జూరు తహసీల్దార్ రఘునాథ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగులవాయి గ్రామంలో వరద నీటితో ముంపునకు గురవుతున్న 140 ఇళ్లను గుర్తించినట్లు తెలిపారు. ముంపు బాధితులకు న్యాయం చేసేందుకు కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తానని పేర్కొన్నారు.

'విద్యార్థి మల్లేశ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి'

ఆసిఫాబాద్ : కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన విద్యార్థి నాయిని మల్లేశ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ జాగృతి జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం తెలంగాణ జాగృతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మల్లేశ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదల ఉంటే సాధించనిది ఏమీ లేదన్నారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మల్లేశ్ మన జిల్లావాసి కావడం గర్వకారణమన్నారు. భవిష్యత్‌లో మరెన్నో రికార్డులను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఉప్పల్లయ్య, పీడీ శ్రీనివాస్, జాగృతి విద్యార్థి విభాగం నియోజకవర్గ కన్వీనర్ సాయిశ్రావణ్, సభ్యులు మనీష్, భూషన్, రవి, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పండుగల నిర్వహణకు ఏర్పాట్లు

వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

ఆసిఫాబాద్ : సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రశాంతంగా పండుగలు నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు. డీజీపీ అనురాగ్ శర్మ సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ పాల్గొని మాట్లాడారు. మతపెద్దలను మధ్యవర్తులుగా నియమించి ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతల గురించి, వినాయక మండపాల ఏర్పాటు, నిర్వహణ, నిమజ్జనం తదితర అంశాలను వివరించారు. జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. నాలుగంచెల భద్రతను ఏర్పాటుచేశామని అందుకు కావాల్సిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఎస్పీ హబీబ్‌ఖాన్, ఎస్బీ ఎస్సైలు శివకుమార్, శ్యాంసుందర్, ఎస్పీసీసీ శ్రీనివాస్, పీఆర్వో మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్



● ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో అనర్థాలు..

- ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో ఆకర్షణీయంగా రూపొందించే భారీ విగ్రహాలు పర్యావరణానికి పెనుముప్పుగా మారాయి.
- ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల్లో జిప్సమ్, సల్ఫర్, పాస్ఫరస్, మెగ్నీషియం మూలకాలు ఉండడం వల్ల నీటిలో కరుగవు.
- ఈ పదార్థాలు చెరువు అడుగుభాగానికి చేరుకొని నీరు భూమిలోకి ఇంకకుండా అడ్డుపడతాయి.
- విగ్రహాలకు వేసే రంగుల్లో కాడ్మియం, సిలికాన్, పాదరసం, సీసం, కర్బనం, మాలిబ్డినం, అర్జినిక్, క్రోమియం లాంటి లోహాలు కలిసి ఉంటాయి.
- నిమజ్జనం జరగగానే నీటిలో అమ్లత్వం పెరుగుతుంది. భార లోహాల సాంద్రత పెరిగి చేపలు చనిపోతాయి.
- మంచి నీటి మొక్కలకు, వాటిని తిని బతికే జీవులకు, మొత్తంగా పర్యావరణ చక్రానికి ఈ రసాయనాలు



హానిచేస్తాయి.
- మంచినీటి చెరువులో నిమజ్జనం చేయడం ద్వారా మనుషులకు శ్వాస సంబంధ, చర్మ సంబంధ వ్యాధులతోపాటు కిడ్నీ, కాలేయ, క్యాన్సర్‌లాంటి రోగాలు వస్తాయి.
- భూగర్భ జలాలు సైతం కలుషితమవుతాయి.
- మనం నేరుగా ఈ నీటిని తాగకపోయినా, వాటిని తిని పెరిగిన చేపలను తిన్నా రోగాలపాలవుతాము.
- ఈ వేడుకల్లో చల్లుకునే కృత్రిమ రంగులలో కాపర్ సల్ఫేట్, లెడ్ ఆక్సైడ్, మెర్క్యూరీ సల్ఫేట్ తదితర మూలకాలుంటాయి.
- సింథటిక్ రంగులతో కంటిచూపు పోయే ప్రమాదముంది.
- మట్టి గణపతులతో ఎంతో మేలు..
- మట్టి గణపతుల వల్ల పర్యావరణానికి ఎలాంటి హానీ కలగదు.
- మట్టితో సైతం ఆశించిన ఎత్తులో గణేష్ ప్రతిమలను తయారు చేయవచ్చు.
- సహజ రంగులను వాడటం వల్ల నీటి కాలుష్యానికి ఆస్కారముండదు.
- సహజ రంగులు భూమిలో సహజంగా కలిసిపోయి ఇంకిపోతాయి.

'ఏకో'దంతుడే మేలు!

భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనంగా నిలుస్తున్న గణేశ్‌నవరాత్రోత్సవాలు, ప్రజల్లో సుఖసంతోషాలకు కారణం కావాలిగానీ, పర్యావరణ కాలుష్యానికి కాదు! ఒకప్పుడు మట్టి, పిండితో చేసిన వినాయక విగ్రహాలనే పూజించేవారు. కానీ గడిచిన మూడు దశాబ్దాలుగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో రూపొందించిన విగ్రహాలను వాడ వాడలా ప్రతిష్టిస్తుండడం, వాటిని చెరువుల్లో నిమజ్జనం చేస్తుండడం వల్ల పర్యావరణానికి హాని కలుగుతున్నది. ముఖ్యంగా తాగునీరు కలుషితమవుతున్నది. తద్వారా మానవులు సహా జలచరాలకు, ఇతర ప్రాణికోటికి ముప్పు వాటిల్లుతున్నది. అందువల్ల ఇకనైనా అందరూ కళ్లు తెరిచి, మట్టి, సహజ రంగులతో రూపొందించిన విగ్రహాలనే పూజించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

◆ భైంసా

● మట్టి విగ్రహాన్ని ఆకర్షణీయంగా..

- మట్టి విగ్రహాన్ని ఆకర్షణీయంగా ఇలా తయారుచేయవచ్చు..
- మనకు కావాల్సిన విగ్రహాల సైజుకు అనుగుణంగా వేస్టు పేపర్‌ను చించాలి. దీనిని రోజంతా నీటిలో నానబెట్టాలి.
- నానబెట్టిన పేపరును మరుసటి రోజు గ్రైండరులో వేసి రుబ్బాలి.
- రుబ్బిన పేపర్ మిశ్రమానికి 150 గ్రాముల బంక కలపాలి.
- బంక కలిపిన మిశ్రమాన్ని ఒక రోజు వరకు ఉంచాలి. మరుసటి రోజు అది చపాతీ పిండి లేదా చట్నీలా తయారవుతుంది.
- దానికి వైటనింగ్ పౌడర్ కలపాలి.
- పిండిలా తయారైన మిశ్రమం నుంచి చపాతీలను తయారు చేయాలి. వాటిని

● ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో అనర్థాలు
● మట్టి గణపతులనే పూజించాలంటున్న పర్యావరణ ప్రేమికులు



గణేషుడి మట్టి ఆకారాలపై వేయాలి. ఇలా రెండు లేదా మూడు పొరలుగా కల్పి దానికి అలాగే ఆరనివ్వాలి.
- ఆరిన తర్వాత ఆ పొరను నెమ్మదిగా లాగాలి. మనకు కావాల్సిన గణేషుడి ప్రతిమ వస్తుంది.
- దీనిని ఉప్పు కాగితంతో నునుపు వచ్చేలా రుద్దాలి.
- దానికి కళ్లు, కనుబొమ్మలు తిలకం దిద్దడానికి కుంకుమ, పసుపు, వాటర్ రంగులు ఉపయోగించాలి.

● ముంబైలో నిషేధం

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో గణేష్ ప్రతిమల తయారీని ముంబై హైకోర్టు నిషేధించింది. 2011 ఫిబ్రవరి 8న ఔరంగాబాద్ బెంచ్ తీర్పును అనుసరించి ముంబైలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను పూర్తిగా నిషేధించారు. దీంతో అందరూ మట్టితో చేసిన గణేష్ విగ్రహాలనే వాడేందుకు ఆసక్తిచూపుతున్నారు.

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో పర్యావరణ కాలుష్యం తలెత్తుతున్నందున ప్రజలంతా ప్రస్తుతం మట్టి గణపతులవైపు చూస్తున్నారు. కానీ చిన్నాచితాకా ప్రతిమలు కాకుండా ఓ మోస్తారు సైజు విగ్రహాల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. భక్తుల ఆకాంక్షకు అనుగుణంగా మట్టి విగ్రహాల తయారీనే ఉపాధిగా మలుచుకున్నాడు ఓ యువకుడు. గత 15 ఏళ్లుగా పర్యావరణ హిత గణపతులను రూపొందిస్తూ పలువురి మన్ననలు అందుకుంటున్నాడు.

◆ మందమర్రి

మట్టి గణపతుల తయారీలో మేటి..!

- ఉపాధిగా మలుచుకున్న యువకుడు
- అతి తక్కువ ధరకే అందుబాటులో

కాగజ్‌నగర్‌కు చెందిన సందిత్ కేశవ్, మట్టి విగ్రహాల తయారీలో ఆరితేరాడు. సుమారు 15 ఏళ్లుగా మంద మర్రి లోని దుర్గామాత ఆలయం సమీపంలో మట్టి విగ్రహాలు తయారుచేస్తూ అతి తక్కువ ధరలకే విక్రయిస్తున్నాడు. ప్రస్తుతం గరిష్ఠంగా 8 అడుగుల ఎత్తు వరకు విగ్రహాలు తయారుచేస్తుండగా, ఆర్డర్ ఇస్తే 20 అడుగుల వరకైనా రూపొందిస్తానని కేశవ్ చెబుతున్నాడు. ఇక్కడ కేవలం రూ.3 వేల నుంచే విగ్రహాలు లభిస్తుండగా, మందమర్రి ప్రాంతంలో చాలా మంది కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు ఇక్కడికి వచ్చి, విగ్రహాల తయారీని ప్రత్యక్షంగా పరిశీలించారు. కేశవ్‌ను ప్రశంసించడమే గాక ఇలాంటి కళాకారులకే చేయూతనిస్తానని హామీ ఇచ్చారు.

● ఎంతో ఆకర్షణీయంగా..

కేశవ్ ఒక సహాయకుడిని నియమించుకొని అత్యంత ఆకర్షణీయంగా విగ్రహాలు రూపొందిస్తున్నాడు. వీరు తయారు చేసిన మట్టి వినాయకులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను తలదన్నేలా ఉంటున్నాయి. చెబితే తప్ప అవి మట్టివిగ్ర హాలు అని తెలియవంటే అతిశ యోక్తి కాదు. వరిగడ్డి, బంకమన్ను, సహజ రంగులను మాత్రమే వాడుతున్నట్లు కేశవ్ చెప్పాడు. పర్యావరణ పరిరక్షణకే తానీ ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నాడు. వీటిని చెరువుల్లో నిమజ్జనం చేసిన వెంటనే కరిగి మట్టిగా మారుతాయనీ, తద్వారా జలచరాలకు ఎలాంటి ముప్పు ఉండదని హామీ ఇస్తున్నాడు. రానున్న విజయ దశమి సందర్భంగా దుర్గామాత విగ్రహాలను కూడా తయారుచేసేందుకు సిద్ధమవుతున్నట్లు కేశవ్ తెలిపాడు.





మట్టి వినాయక విగ్రహాలను తయారు చేస్తున్న సందిత్ కేశవ్

సహజ రంగుల తయారీ ఇలా..

సహజసిద్ధమైన రంగుల తయారీ చాలా తేలికైన పని. వీటికి అవసరమైన వస్తువులు ప్రకృతిలో చాలా విరివిగా లభిస్తాయి. పసుపు, కుంకుమలకు కాస్త బియ్యపు పిండి కలుపుకొని చల్లుకుంటే మంచిది.

పసుపు	: బంతి పువ్వు
నారింజ రంగు	: జాఫ్రా గింజలు
నీలి రంగు	: నీలి మొక్కలు
ఆకుపచ్చ	: గుంట గన్నేరు ఆకు
ఎరుపు	: గోగుపువ్వు
పోక రంగు	: మద్ది చెట్టు



మట్టి విగ్రహాలనే పూజించాలి

- శివాజీ, ఎన్‌జీసీ, భైంసా డివిజన్ ప్రతినిధి

మట్టితో తయారు చేసిన విగ్రహాలనే పూజించాలి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను పూజించడం మన సంస్కృతి కాదు. చెరువుల్లో రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసి విగ్రహాలను నిమజ్జనం చేయడం ద్వారా అనేక ప్రమాదాలున్నాయి. నేల పైపొరపై పూడుకుపోయి నీరు భూమిలోకి ఇంకదు. విగ్రహాల్లో ఉండే ఇనుప చువ్వలు నీటి ధారలను అడ్డుకుంటాయి. జలచరాలు విషపదార్థాలు తిని మృత్యువాతపడుతాయి. తద్వారా పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుంది.



కాగజ్‌నగర్ గంగపుత్ర కాలనీలో ట్యాంకర్ నీటిని పట్టుకుంటున్న స్థానికులు

నీరూ లేదు.. దారీ లేదు!

కాగజ్‌నగర్‌ను ఆనుకొని ఉండే గంగపుత్ర కాలనీ పరిస్థితి, 'నీరూ లేదు.. దారీ లేదు..' అన్నట్లుగా తయారైంది. పట్టణంతో కలిసి ఉన్నప్పటికీ కోసిని పంచాయతీ పరిధిలోకి రావడం కాలనీవాసుల పాలిట శాపంగా మారింది. నల్లా కనెక్షన్ కాదు కదా, కనీసం బోరు కూడా లేకపోవడంతో ఇక్కడి ప్రజలను ఏడాదంతా నీటి కష్టాలు వెంటాడుతున్నాయి. వర్షపు నీటిని డ్రమ్ముల్లో పట్టుకొని రోజువారీ కార్యకలాపాలు నిర్వహించుకోవాల్సిన దుస్థితి నెలకొన్నది. ఇక కాలనీకి వెళ్లే దారి, అడుగుతీసి అడుగువేయలేనంత అధ్వానంగా మారింది.

◆ కాగజ్‌నగర్

- కాగజ్‌నగర్‌లోని గంగపుత్రకాలనీ దుస్థితి
- పట్టణాన్ని ఆనుకొని ఉన్నా పంచాయతీ పరిధిలోకి
- బోరు, నల్లా సహా కనీస ఆధారం కరువు
- ఏడాదంతా తాగునీటి కష్టాలు
- వర్షపు నీటితో దైనందిన కార్యకలాపాలు

కాగజ్‌నగర్ పట్టణాన్ని ఆనుకొని ఉన్న గంగపుత్ర కాలనీ మండలంలోని కోసిని పరిధిలోకి వస్తుంది. ఈ కాలనీలో 100 మంది నివసిస్తున్నారు. కానీ ప్రత్యేకంగా రహదారి సౌకర్యం లేదు. ఉన్న మట్టి రోడ్డు కాస్తా చినుకుపడితే చిత్తడవుతున్నది. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా జారిపడడం ఖాయం. ఇప్పటికే అనేక సార్లు ద్విచక్రవాహనాలు కింద పడి పలువురు



కాగజ్‌నగర్‌లోని గంగపుత్ర కాలనీ

గాయపడ్డారు. ఈ కాలనీకంటూ ఎలాంటి తాగు నీటి సౌకర్యం లేదు. ఎన్ని బోర్లు వేసినా నీళ్ల పడడం లేదు. కాగజ్‌నగర్‌కు సంబంధించిన ప్రధాన పైపులైన్ గతంలో ఈ కాలనీ నుంచే వెళ్లేది. అప్పుడు ప్రత్యేకంగా నల్లా కనెక్షన్ ఇచ్చారు. ఏడాది క్రితం కొత్తపైపులైన్ నిర్మాణం వల్ల దారిమళ్లించారు. దీంతో అప్పటి నుంచి కాలనీవాసులకు తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. ఈ విషయమై ఎమ్మెల్యే కోనేరు కోనప్పను, మున్సిపల్ చైర్‌పర్సన్ సీపీ విద్యావతిని కలిసి విన్నవించారు. దీంతో వారంలో రెండు సార్లు ట్యాంకర్ ద్వారా నీరు పంపే ఏర్పాట్లు చేశారు. కాలనీవాసులకు ప్రస్తుతం ఈ నీరే దిక్కవుతున్నది. వర్షాకాలంలో ఇంటి మీద పడ్డ వర్షపు నీటిని డ్రమ్ముల్లో పట్టుకొని వాడుకుంటున్నారు.కాలనీలో ప్రత్యేకంగా ఎలాంటి వీధి లైట్లు లేవు. దీంతో రాత్రి వేళ బయటకు వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తున్నది.

● విన్నపాలు బుట్టదాఖలు..

తమ కాలనీలో ప్రత్యేకంగా తాగునీటి ట్యాంకు ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారులకు, నాయకులు వినతిపత్రాలు అందజేసినప్పటికీ బుట్టదాఖలవుతున్నాయని ఇక్కడి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు, వీధి దీపాల ఏర్పాటు విషయాన్నీ పట్టించుకోకపోవడంతో నిత్యం నరకం అనుభవిస్తున్నామని వాపోతున్నారు.



గంగపుత్ర గ్రామానికి వెళ్లే దారి

మా కష్టాలు పగోడికి కూడా రావద్దు..

-కుమార స్వామి, గంగపుత్ర కాలనీవాసి

మేము పడుతున్న కష్టాలు పగోడికి కూడా రావద్దు. తాగేందుకు నీటి సౌకర్యం లేదు. బోర్ వేసుకుందామంటే నీరు వస్తుందన్న ఆశ లేదు. రాత్రి వేళల్లో వీధిదీపాలు లేక నరకం కనిపిస్తోంది. రోడ్డంతా బురదమయంగా ఉంటున్నది. కాలు తీసి కాలు వేస్తే జారిపడే ప్రమాదముంది. అత్యంత దుర్భర పరిస్థితుల్లో కాలం వెళ్లదీస్తున్నాం. పట్టణంలోనే ఉన్నా మండల పరిధిలోకి రావడం వల్ల సమస్యలు పరిష్కారం కావడం లేదు.



వర్షపు నీటిని డ్రమ్ముల్లో నింపుకుంటున్నాం

-త్రివేణి, గంగపుత్ర కాలనీ వాసి

వర్షం కురిసిందంటే మా కాలనీవాసులంతా డ్రమ్ముల్లో నింపుకొని వాడుకుంటున్నాం. ట్యాంకర్ నీటిని కేవలం తాగేందుకు ఉపయోగిస్తున్నాం. ఆ ట్యాంకర్ కూడా వారంలో కేవలం రెండురోజులే వస్తున్నది. రెండు బిందెలు దొరకడం మహా కష్టమవుతున్నది. ఇక ఎండాకాలంలో మా బాధ వర్ణనాతీతం. ఇప్పటికైనా అధికారులు స్పందించి, మా సమస్యలు పరిష్కరించాలి.



పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు..

-మానస, గంగపుత్ర కాలనీ వాసి

మేము కాగజ్‌నగర్‌లోనే ఉన్నట్లు. కానీ కోసిని గ్రామ పంచాయతీ పరిధిలోకి రావడం వల్ల ఎక్కడి సమస్యలు అక్కడే ఉంటున్నాయి. గ్రామపంచాయతీ అధికారులకు చెబితే మా సమస్యలు పరిష్కారం కావడం లేదు. రోడ్డు లేదు. వీధి దీపాలు లేవు. చాలా కష్టంగా ఉంది. ఏడాది నుంచి నీటి సమస్య ఎదుర్కొంటున్నాం. అధికారులు స్పందించి, కనీసం తాగునీటి సమస్యను పరిష్కరించాలి.



India's largest trade partner?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on…..
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ……
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
3) Hamid Ansari 4) Sumitra Mahajan
5) None of the above

7. Which of the following lines forms border between North Korea and South Korea?
1) 18th Parallel north
2) 28th Parallel north
3) 38th Parallel north
4) 48th Parallel north
5) None of the above

8. Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?
1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
2) The Headquarters of AIIB is in Beijing, China.
3) Jin Liqun (China) is currently President of AIIB.
4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
5) All of the above

9. Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?
1) State Bank of India
2) Punjab National Bank
3) Corporation Bank
4) Bank of India 5) None of these

10. The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the …….
1) World Bank
2) International Monetary Fund
3) World Trade Organisation
4) SAARC 5) None of these

11. Who defeated China's Zulpikar Maimaitiali in the unified WBO Asia Pacific and Oriental Super Middle weight title?
1) Vijender Singh 2) Manoj Kumar
3) Jitender Kumar 4) Gurcharan Singh
5) None of these

12. Match the following?

Author	Book
A. Y.V.Reddy	(i) A Life in Science
B. C.N.R.Rao	(ii) Advice and Descent : My Life in Public Service
C. Arundhati Roy	(iii) Matoshree
D. Sumitra Mahajan	(iv) The Ministry of Utmost Happiness

	A	B	C	D
1)	(i)	(ii)	(iii)	(iv)
2)	(iv)	(iii)	(ii)	(i)
3)	(i)	(iii)	(ii)	(iv)
4)	(ii)	(i)	(iv)	(iii)
5)	(iv)	(i)	(iii)	(ii)

13. The 75th anniversary of the Quit India Movement was observed across the country on ……
1) 7th August 2017 2) 8th August 2017
3) 9th August 2017 4) 10th August 2017
5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

14. The Eighth Mekong-Ganga Cooperation Ministerial Meeting (8th MGCMM) was held on 7 August 2017 in..
1) Manila, Philippines
2) Bangkok, Thailand 3) Hanoi, Vietnam
4) Phnom Penh, Cambodia
5) None of these

15. Find the Arundhati Roy's first novel?
1) The God of Small Things
2) The End of Imagination
3) The Cost of Living
4) The Greater Common Good
5) The Algebra of Infinite Justice

16. Usain Bolt, greatest sprinter, belongs to …..
1) South Africa 2) South Sudan
3) South Korea 4) Sierra Leone
5) None of these

17. World's largest Crude Oil importer?
1) China 2) USA 3) India 4) Japan
5) None of these

18. World's largest Crude Oil exporter?
1) Saudi Arabia 2) Russia 3) Iraq
4) Canada 5) None of these

19. India's largest trade partner?
1) China 2) USA 3) UAE
4) Saudi Arabia 5) None of these

20. NABARD has conferred the 'best performance award' for 2016-17 to which regional rural bank?
1) Andhra Pragathi Grameena Bank
2) Karnataka Vikas Grameena Bank
3) Telangana Grameena Bank
4) Kaveri Grameena Bank
5) None of these

21. Who is the author of book "The Adivasi Will Not Dance"?
1) Arundhati Roy
2) Hansda Sowvendra Shekhar
3) Chetan Bhagat 4) Amitav Ghosh
5) None of these

22. Which state has the highest number of elephants, as per the Elephant census report 2017, released by the Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) Karnataka 2) Assam 3) Kerala
4) Tamil Nadu 5) None of these

23. Who is the Union Minister for Environment, Forests and Climate Change?
1) Suresh Prabhu 2) Prakash Javadekar
3) Harsh Vardhan
4) Thawar Chand Gehlot
5) Radha Mohan Singh

24. India's Elephant population as per Elephant Census 2017 released by Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) 27,312 2) 37,312 3) 47,312
4) 57,312 5) None of these

25. What is the nation wide campaign to protect elephants, launched by Union Ministry of Environment and Forests on the occasion of World Elephant Day observed on 12th August 2017?
1) Project Elephant
2) Project Heritage Animal
3) Project Gaja Raja 4) Gaj Yatra
5) None of these

26. Which of the following is the India's largest Regional Rural Bank (RRB)?
1) Andhra Pragathi Grameena Bank
2) Prathama Bank
3) Allahabad UP Gramin Bank
4) Maharashtra Gramin Bank
5) Kerala Gramin Bank

27. Mercosur is a sub-regional bloc between countries of which of the following continents?
1) North America
2) South America
3) Africa 4) Asia 5) None of these

28. McMohan Line represents boundary between which following two countries?
1) India and Afghanistan
2) India and Pakistan 3) India and China
4) India and Bangladesh 5) None of these

29. Which company occupies No.1 position in Fortune Global 500 list 2017, which ranks companies by their revenues in 2016?
1) Walmart 2) State Grid
3) Sinopec Group
4) China National Petroleum
5) Toyota Motors

30. How many Indian companies listed in Fortune Global 500 companies list?
1) 6 2) 7 3) 8 4) 9 5) None of these

31. SBI's rank in the Fortune Global 500 companies list?
1) 117 2) 217 3) 317 4) 417
5) None of these

32. Match the following?

Company	Country
A. Toyota Motors	(i) USA
B. Berkshire Hathaway	(ii) Germany
C. Volkswagen	(iii) South Korea
D. Samsung Electronics	(iv) France
E. AXA	(v) Japan

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(iii)	(iv)	(ii)	(i)	(v)
3)	(iv)	(iii)	(i)	(ii)	(v)
4)	(i)	(ii)	(iii)	(iv)	(v)
5)	(v)	(i)	(ii)	(iii)	(iv)

33. First bank to introduce ATM in India was HSBC in…
1) 1957 2) 1967 3) 1977 4) 1987
5) None of these

Answers

1) 2	6) 1	11) 1	16) 5	22) 1	28) 3
2) 1	7) 3	12) 4	17) 1	23) 3	29) 1
3) 5	8) 5	13) 3	18) 1	24) 1	30) 2
4) 3	9) 2	14) 1	19) 1	25) 4	31) 2
5) 1	10) 1	15) 1	20) 2	26) 5	32) 5
			21) 2	27) 2	33) 4

Jobs ఉద్యోగాలు

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బిఇసిఐఎల్) - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42

- **కంటెంట్ ఆడిటర్**

ఖాళీలు: 1
అర్హత: పీజీ డిప్లొమా(జర్నలిజం/ మాస్ కమ్యూనికేషన్) + విజువల్ మీడియా లేదా న్యూస్ ఏజెన్సీ(ఎఎన్ఐ/ పిటిఐ/ యుఎన్ఐ)ల్లో మూడేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ డిప్యూటీ డైరెక్టర్ (న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **సీనియర్ మానిటర్**

ఖాళీలు: 3
అర్హత: పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం ఉత్తీర్ణత + మీడియా / న్యూస్ ఏజెన్సీల్లో రెండేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ అసిస్టెంట్ డైరెక్టర్(న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **మానిటర్**

ఖాళీలు: 38
అర్హత: గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి. పీజీ డిప్లొమా(జర్నలిజం)/డిగ్రీ(జర్నలిజం / మాస్ కమ్యూనికేషన్) పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.becil.com

సిఎస్ఐఆర్ నెట్

కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సిఎస్ఐఆర్)- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)కు ప్రకటన విడుదల చేసింది.
విభాగాలు: కెమికల్ సైన్సెస్/ ఎర్త్, అట్మాస్ఫియరిక్/ ఓషన్/ ప్లానెటరీ సైన్సెస్/ లైఫ్ సైన్సెస్/ మేథమెటికల్ సైన్సెస్/ ఫిజికల్ సైన్సెస్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఎమ్మెస్సీ / తత్సమాన పరీక్ష/ ఇంటిగ్రేటెడ్ బిఎస్- ఎంఎస్/ నాలుగేళ్ల బిఇ/ బిటెక్/ బిఫార్మసీ/ ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జెఆర్ఎఫ్‌లకు జూలై 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. లెక్చరర్‌షిప్‌నకు వయోపరిమితి నిబంధన లేదు.
సిఎస్ఐఆర్ - యుజిసి టెస్ట్ జరిగే తేదీ: డిసెంబరు 17
పరీక్ష కేంద్రాలు: గుంటూరు, హైదరాబాద్
పరీక్ష ఫీజు: రూ.1000(ఒబిసిలకు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది.)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఫీజు డిపాజిట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ఆన్‌లైన్ దరఖాస్తునకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 16
ఆన్‌లైన్ దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 23
వెబ్‌సైట్: www.csirhrdg.res.in

పీజేటిఎస్ఏయు

హైదరాబాద్, రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజేటిఎస్ఎయు)- **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 224
విభాగాలు: అగ్రికల్చర్ 186(6 పోస్టులను లైబ్రరీ సైన్స్‌కు కేటాయించారు), అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ 22, హోం సైన్స్ 16
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 29
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్

విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
సి) ఎ, బి డి) ఎ, బి లు కావు

2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) $1\ \Omega = 10^{10}$ ab Ω బి) $1\ \Omega = 10^{8}$ ab Ω
సి) $1\ \Omega = 10^{9}$ ab Ω డి) $1\ \Omega = 10^{7}$ ab Ω

3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3

4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω

5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఎసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు డి) అర్ధ వాహకాలు

6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది డి) మారదు

7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్

8. 1 KWH విలువ =
ఎ) 36×10^{5} J బి) 36×10^{5} ev
సి) 36×10^{6} J డి) 36×10^{3} J

9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω . అయితే ఆ నిరోధాలు Ω లలో
ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8

10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C

11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్

12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన

13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్‌ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ

14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
సి) g కి సమానం డి) పైవేవీ కావు

15. పాస్ఫర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం తక్కువ

16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం

17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^{4} T బి) 10^{3} T సి) 10^{2} T డి) 10T

18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు

19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది బి) స్థిరం
సి) శూన్యం డి) పెరుగుతుంది


20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
సి) మల్టిమీటరు డి) ఓం మీటరు

21. B, H, I ల సంబంధం?
ఎ) $B = u_0 H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) $B = uH$

22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) మారుతుంది.

23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2

24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు



25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.

26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం డి) నిరోధం

27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు

28. 100 w, 200V బల్బు నిరోధం ------
ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω

29. మానవుని నిరోధం సుమారు -------
ఎ) 10^{2} Ω బి) 10^{4} Ω సి) 10^{5} Ω డి) 10^{6} Ω

30. ఒక అర్థ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) పైవేవీ కాదు

31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω

32. శక్మాంతరాన్ని -------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్

33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్టెడ్
సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్

34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
ఎ) వోల్టా ఘటం బి) అనార్ద్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం

35. టెలిగ్రాఫ్‌ల్లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి

36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్

37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు

38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది డి) చెప్పలేం

39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
సి) ఓం మీటర్ డి) మీటర్ / మో

40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్ డి) క్రోమియం

41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ

42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) $w = iRt$ బి) $w = i^2 R/t$
సి) $w = i^2 Rt$ డి) $w = i^2 t/R$

43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) $p = vi$ బి) $p = v^2/R$
సి) $p = i^2 R$ డి) పైవన్నీ

44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v

45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను

46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) $Q = mst$ బి) $Q = ms/t$
సి) $Q = m/st$ డి) $Q = ms$

47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్

48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది

49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన ------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు

50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు

1) బి	9) సి	17) ఎ	25) సి	34) బి	43) డి
2) సి	10) డి	18) బి	26) బి	35) సి	44) సి
3) బి	11) బి	19) సి	27) సి	36) బి	45) బి
4) ఎ	12) డి	20) బి	28) డి	37) సి	46) ఎ
5) డి	13) సి	21) బి	29) సి	38) ఎ	47) ఎ
6) బి	14) బి	22) బి	30) బి	39) సి	48) బి
7) బి	15) ఎ	23) ఎ	31) బి	40) బి	49) సి
8) ఎ	16) బి	24) ఎ	32) సి	41) డి	50) బి
			33) డి	42) సి	

ఉద్యోగాలు

డిఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 198
విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్
అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Director of Medical Education, AP, Vijayawada
వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు
కోర్సు ఫీజు: రూ.18,000
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - **ఎంబిఏ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్‌ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్
అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.
ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.
క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు
క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26
యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్**'నకు దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటి/ ఇంజనీరింగ్/ హ్యుమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్
అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జిఆర్‌ఇ/ సిఎస్‌ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.iitbmonash.org

టంగ్ ట్విస్టర్స్

1. Farrell's features fablous food 'n' fantastic fountain fantasies for frolicking, fun-filled festive families.
2. Thomas Tattamus took two T's to tie two tots to two tall trees.
3. The Final Fixing of the Foolish Fugitive

సూక్తి

మానవుడు ఎంత గొప్పవాడు అయితే.. అంత కఠినమైన పరీక్షలు దాటవలసి ఉంటుంది.

నవ్వుల్ నవ్వుల్

సాంబా : వాస్తు తెలిసిన డాక్టరు దగ్గరకు వెళ్లడం తప్పైపోయింది.

లింగం : ఏమన్నాడేంటి?

సాంబా : వాస్తు బాగాలేదు. గుండె వేరే ప్రదేశానికి మార్చమంటున్నాడు.

లింగం : !!!!!!!!

ముళ్లతో ఉండే గులాబీలు ఎవరికి ఏ హానీ చేయవు.. బురదలో పుట్టే కమలం సుగంధ పరిమళాల్నే వెదజల్లుతుంది. కానీ విషపూరితమైన పువ్వులను, చెట్లను చూశారా? ఆ చెట్లను ముట్టుకున్నా, వాటి గాలి పీల్చినా ప్రాణాలు పోవాల్సిందే. అలాంటి విష పూరిత చెట్లతో ఇంగ్లాండ్‌లో 'పాయిజన్' అనే ఓ పూదోట ఉంది. ఆ విశేషాలు..



పాయిజన్ ప్లాంట్స్

పాయిజన్ గార్డెన్‌లోని రకరకాల రంగు రంగుల పూలు ఇంగ్లాండ్ వాసుల్ని రారమ్మని స్వాగతం పలుకుతాయి. కానీ ఆ పూదోట గేటుపై 'ఈ చెట్లు మిమ్మల్ని చంపేస్తాయి' అని రాసుంటుంది. అంతేకాదు గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే 'ఈ పూలను తుంచకూడదు, ముట్టుకోకూడదు, ఇక్కడి గాలి కూడా పీల్చకూడదు. పిల్లలు ఈ చెట్లకు వీలైనంత దూరంగా ఉండాలి' అంటూ పుర్రె గుర్తుతో ఉన్న ఓ బోర్డు ' డేంజర్ ' అంటూ మిమ్మల్ని హెచ్చరిస్తుంది. ఈ పాయిజన్ గార్డెన్‌లో అనేక ఆకర్షణలున్నాయి. ట్రీ హౌస్,



అందమైన ఫౌంటెయిన్లు, గులాబీ, టొపీరియ పూల వనాలు అందరిని ఆకట్టుకుంటాయి. పూదోట మధ్యలో ఉండే వాటర్ కాస్కేడ్ మరో ప్రధాన ఆకర్షణ. ప్రతి సంవత్సరం వేలాది మంది సందర్శకులు ఈ పూదోటను చూడటానికి వస్తుంటారు.

మొక్కలయందు విషపు మొక్కలు వేరు..

దాదాపు 100 విషపూరిత మొక్కలు ఈ పూదోటలో ఉన్నాయి. ఈ మొక్కలున్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డుతో పాటు వాటి చుట్టూ కంచె ఉంటుంది. వీటి గురించి వివరాలు తెలపడానికి గైడ్లు ఉంటారు. ఈ విషపూరిత మొక్కలపై పరిశోధనలు కూడా చేస్తుంటారు. వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ విషపూరిత మొక్కల గురించి తెలియజేసే పుస్తకాలు ఈ పూదోటలోని బుక్ షాప్‌లో లభిస్తాయి.

ప్రకృతిలో నడక

పూదోటలో వుడ్‌ల్యాండ్ వాక్ బాగుంటుంది. అందమైన ప్రకృతి సాక్షిగా వేవేల వర్ణాల పువ్వుల మధ్యలో వెళ్లడం ఓ మధురానూభూతి. ఈ దారిలోనే ట్రీ హౌస్ ఉంటుంది. ఇది సందర్శకులను ప్రధానంగా ఆకర్షిస్తుంది. చెట్లపై ఉండే ఈ ట్రీహౌస్‌లో ఓ రెస్టారెంట్ ఉంటుంది. చవులూరించే స్థానిక ఆహార పదార్థాలెన్నో ఉంటాయి.





పువ్వుల్లో దాగున్న...

అక్విల్జియా : ఈ మొక్క వేర్లు, విత్తనాలు చాలా విషపూరితమైనవి.

అట్రోపా బెల్లడోన : ఈ మొక్క మరింత విషపూరితమైనది. ఇది చాలా ప్రమాదకరమైన మొక్క. దీని వాసన పీల్చడం వల్ల శ్వాసలో ఇబ్బందులు వస్తాయి. అంతేకాదు హృదయం వేగంగా కొట్టుకుంటుంది.

బ్రగ్స్‌మాన్సియా, డిజిటాలిస్, రిసినస్ కొమ్యునిస్, నక్స్ వొమిక, హెమ్‌లాక్ వంటి మొక్కలు కూడా ప్రమాదకరమైనవే.

పదాలు కనుక్కోండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

1. సఆక్తి ▶ ....
2. డిరాబ ▶ ....
3. వియంష ▶ ....
4. క్కుఎవ ▶ ....


జంబ్లింగ్ వర్డ్స్

1. HNTU ▶ ....
2. MBOB ▶ ....
3. WODO ▶ ....
4. DETI ▶ ....


రంగు వేయండి



దారి కనుక్కోండి



ఔనా!



వాహనాలకు సరైన పార్కింగ్ దొరకాలని అమెరికాలో 7 శాతం మంది ప్రార్థన చేస్తారు.

చెప్పగలరా?

విరిలో ఉన్నా
కానీ పురిలో లేను
లుప్తంలో ఉన్నా
కానీ గుప్తంలో లేను
వరిలో ఉన్నా
కానీ గిరిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలువ
జంతర్‌మంతర్
1. ఆసక్తి 2. రాబడి
3. విషయం 4. ఎక్కువ
జంబ్లింగ్ వర్డ్స్ :
1.HUNT 2.BOMB
3.WOOD 4.TIDE

మీకు తెలుసా?



తేనె తిన్న తర్వాత కేవలం 20 నిమిషాల్లోనే రక్తంలో కలిసిపోతుంది.

తాగునీరు సరఫరా చేయాలని..

ఖాళీ బిందెలతో మహిళల ధర్నా



కలెక్టరేట్ గేట్ వద్ద ఖాళీ బిందెలతో ధర్నా చేస్తున్న మహిళలు

మంచిర్యాల టౌన్ : మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులో మంచినీటి సరఫరా చేపట్టాలని డిమాండ్ చేస్తూ స్థానిక 16వ వార్డు ఎన్టీఆర్ నగర్ మహిళలు సోమవారం జిల్లా కలెక్టరేట్ ముందు ఖాళీ బిందెలతో ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 రోజులుగా మంచినీటి సరఫరాలో అంతరాయం కలిగినప్పటికీ పాలకవర్గం పట్టించుకోకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నామన్నారు. పలు వార్డుల్లో మున్సిపాలిటీ నీటిపైనే ప్రజలు ఆధారపడుతారని ప్రస్తుతం సరఫరా బంద్ కావడంతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. వెంటనే తాగునీటి సరఫరా పునరుద్ధరణ చేపట్టాలని లేకపోతే మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంటిని ముట్టడించనున్నట్లు వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా వంద మంది మహిళలు ఖాళీ బిందెలతో ధర్నా చేసి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. బీజేపీ పట్టణ కమిటీ నేతృత్వంలో జరిగిన ఈ ధర్నాలో పార్టీ అధ్యక్షుడు పూసాల వెంకన్న, ఉపాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు అమిరిశెట్టి రాజు, కోశాధికారి కొలిపాక విజ్ఞేష్, 16వ వార్డు మహిళలు, సునిత, వజ్రమ్మ, లక్ష్మి, కళ, లీల, వసంత, సత్తక్క, రమ, రాజేశ్వరి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

నవోదయ విద్యాలయాల

అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

- అంబరాన్నంటిన క్రీడా సంబరాలు
- 9 జిల్లాల నుంచి హాజరు
- విశ్వాసంతో ఆడితేనే విజయం : కుమరం భీం కలెక్టర్ చంపాలాల్
- అథ్లెటిక్స్, సైన్స్‌ఫెయిర్ పోటీలు
- సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థుల ప్రతిభ
- 164 రకాల ఈవెంట్లు, 92 మంది క్రీడాకారులు
- రెండు రోజుల పాటు కొనసాగనున్న ఆటలు
- అన్ని వసతులు కల్పించాం : ప్రిన్సిపాల్ చక్రపాణి



క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న కుమరం భీం కలెక్టర్ చంపాలాల్



అంతర్ జిల్లాల అథ్లెటిక్ పోటీల్లో మార్చ్‌ఫాస్ట్ నిర్వహిస్తున్న ఆదిలాబాద్ జిల్లా క్రీడాకారులు

కాగజ్‌నగర్ : కాగజ్‌నగర్ పట్టణంలోని నవోదయ విద్యాలయంలో అంతర్ జిల్లాల నవోదయ విద్యాలయ పోటీలు సోమవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలోని ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ, నిజామాబాద్, రంగారెడ్డి, వరంగల్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ నవోదయ విద్యాలయాలకు చెందిన క్రీడాకారులు, విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. రెండు రోజుల పాటు ఈ పోటీలు కొనసాగనున్నాయి. సోమవారం ఉదయం అథ్లెటిక్స్ పోటీల ప్రారంభోత్సవ వేడుకల సందర్భంగా కుమరం భీం జిల్లా కలెక్టర్ ఒలింపిక్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కాగజ్‌నగర్ నవోదయ విద్యాలయ ఛైర్మన్, కుమరం భీం జిల్లా కలెక్టర్ చంపాలాల్ మాట్లాడుతూ విశ్వాసంతో ప్రతి ఆటలో ఆడాలన్నారు. అప్పుడే మనకున్న సామర్థ్యంతో ఎటువంటి పోటీలోనైనా ఇట్టే రాణించవచ్చన్నారు. క్రీడాకారులు ఎప్పుడూ కూడా నిరాశపడవద్దన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమన్నారు. క్రీడాకారులు నమ్మకం, విశ్వాసం దృఢంగా పెంచుకుంటే తప్పకుండా క్రీడల్లో విజయకేతనం ఎగరవేయవచ్చన్నారు. విశ్వాసం, నమ్మకం కలిగే విధంగా విద్యార్థులకు చక్కటి ఉదాహరణలను వివరించారు. నవోదయ విద్యాలయాలు క్రమశిక్షణకు మారుపేరుగా ఉంటున్నాయన్నారు. ఇంతటి మహోన్నతమైన విద్యాలయంలో చదువులు సాగిస్తూ ఆటల్లో రాణిస్తున్న వారందరిని అభినందించారు. క్రీడల్లో రాణించి జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తేవాలన్నారు. నిర్వాహకులు, ప్రిన్సిపాల్ చక్రపాణి మాట్లాడుతూ తొలిసారిగా అంతర్ జిల్లాల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో 164 రకాల ఈవెంట్లు, 92 మంది క్రీడాకారులు పాల్గొంటున్నట్టు తెలిపారు. ఈ పోటీల్లో రాణించిన వారంతా రీజినల్ స్థాయి, నేషనల్ స్థాయిలోకి వెళ్లటం జరుగుతుందన్నారు. అన్ని రకాల వసతులు కూడా కల్పిస్తున్నట్టు వివరించారు. నూతనంగా ఏర్పడిన జిల్లాలో నవోదయ విద్యాలయ అంతర్ జిల్లాల అథ్లెటిక్ పోటీలు నిర్వహించటం కూడా చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా క్రీడా జ్యోతిని వెలిగించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్‌బాబు, తహసీల్దార్ రాంమోహన్‌రావు, డీవైఎస్‌వో శ్రీనివాస్, న్యాయనిర్ణేతలు మారుతీకుమార్, శ్రీదేవి తదితరులతో పాటు వివిధ జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. 9 జిల్లాల క్రీడాకారులు జిల్లా కలెక్టర్‌కు గౌరవ వ ందనం చేశారు. అనంతరం క్రీడా జ్యోతిని ప్రారంభించి క్రీడలను ప్రారంభించారు. విద్యార్థుల ఎరోబిక్ డ్యాన్స్, గుస్సాడీ నృత్యాలు సబీకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

అబ్బురపరిచిన సైన్స్ ఫెయిర్..

అథ్లెటిక్ పోటీల అనంతరం అంతర్ జిల్లాల సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ చంపాలాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 60 మంది వివిధ రకాల వస్తువులను తయారు చేసి ప్రదర్శించారు. ప్రధానంగా వర్తమాన పరిస్థితుల్లో అపార్టుమెంట్లలో పార్కింగ్ సమస్య, పొలాలకు నీళ్లు వదిలేటప్పుడు ఆటోమెటిక్ ఆఫ్ చేసే పరికరం, వ్యర్థ పదార్థాలతో వివిధ రకాల వస్తువులు తయారు చేసినవి అందరిని అబ్బురపరిచాయి. వీరికి న్యాయ నిర్ణేతలులుగా ఎస్‌కెఈ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మారుతీకుమార్, శ్రీదేవి తదితరులు వ్యవహరించారు.

విజేతలు వీరే..

అథ్లెటిక్స్ విభాగంలో అంతర్ జిల్లా నవోదయ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారుల వివరాలను నిర్వాహకులు, ప్రిన్సిపాల్ సోమవారం సాయంత్రం ప్రకటించారు. అండర్-14 షాట్‌పుట్ విభాగంలో ఆర్.విద్వాన్ సింగ్(మెదక్)ప్రథమ, ఆర్.ప్రశాంత్ నాయక్(మహబూబ్‌నగర్) ద్వితీయ, అనిరుధ్(వరంగల్) తృతీయ, 800 మీటర్ల ట్రాక్ ఇవెంట్‌లో వై.భార్గవ్(నల్గొండ) ప్రథమ, ఎన్.ఆకాష్(మెదక్) ద్వితీయ, 600 మీటర్ల ట్రాక్ ఇవెంట్‌లో ఆర్.ప్రశాంతి నాయక్(మహబూబ్‌నగర్) ప్రథమ, టి.దుర్గ కార్తిక్(ఆదిలాబాద్) ద్వితీయ, శాంతి కిరణ్(మెదక్) తృతీయ, 200 మీటర్ల ట్రాక్ ఈవెంట్‌లో ఎస్.శ్రీనివాస్(రంగారెడ్డి) ప్రథమ, టి.హేమంత్(నల్గొండ) ద్వితీయ, ఎస్.దినేష్(కరీంనగర్) తృతీయ స్థానాల్లో నిలిచినట్లు ప్రిన్సిపాల్ ప్రకటించారు.

అండర్-17 షాట్‌పుట్ విభాగంలో కె.శివప్రసాద్ రెడ్డి(మహబూబ్‌నగర్) ప్రథమ, సిద్ధర్థరెడ్డి(నిజామాబాద్) ద్వితీయ, మోనో(వరంగల్) తృతీయ, ట్రిపుల్ జంప్ విభాగంలో కె.బాలాజీ(రంగారెడ్డి) ప్రథమ, కె.దత్తు(నిజామాబాద్) ద్వితీయ, రాజయ్(మెదక్) తృతీయ స్థానంలో రాణించినట్టు పేర్కొన్నారు. 800 మీటర్ల ట్రాక్ ఈవెంట్‌లో పి.కార్తీక్(మెదక్) ప్రథమ, బి.దేవేందర్(వరంగల్) ద్వితీయ, బి.వినీత్‌కుమార్(ఆదిలాబాద్) తృతీయ స్థానంలో నిలిచారు.

అండర్-19 విభాగంలో జావెలింగ్ త్రోలో ఎం.గౌతం(ఆదిలాబాద్) ప్రథమ, బి.నిశాంత్(మెదక్) ద్వితీయ, ఎం.నితిన్ నాయక్(రంగారెడ్డి) తృతీయ, షాట్‌పుట్ కె.సాకెత్(ఆదిలాబాద్) ప్రథమ, పరుశరం(మహబూబ్‌నగర్) ద్వితీయ, సాయిశ్రీనాథ్(ఖమ్మం) తృతీయ, లాంగ్ జంప్‌లో పి.సాయికుమార్(ఆదిలాబాద్) ప్రథమ, కె.జగన్‌నాయక్(రంగారెడ్డి) ద్వితీయ, కె.పరశురాం(మహబూబ్ నగర్) తృతీయ స్థానాల్లో నిలిచారు.

200 మీటర్ల ట్రాక్ ఈవెంట్‌లో డి.గణేష్(మెదక్) ప్రథమ, ఎం.ప్రవీణ్‌కుమార్(మహబూబ్‌నగర్) ద్వితీయ, ఎం.అనీల్(ఆదిలాబాద్) తృతీయా స్థానాల్లో నిలిచినట్లు ప్రిన్సిపాల్ ప్రకటించారు.

అర్కగూడ ప్రాజెక్టుకు జలకళ



అర్కగూడ ప్రాజెక్టు మత్తడిపై నుంచి పారుతున్న నీరు

మండలంలోని బాబాసాగర్ గ్రామంలో ఉన్న అర్కగూడ ప్రాజెక్టుకు జలకళ సంతరించుకుంది. మొన్నటి వరకు ముఖం చాటేసిన వర్షాలు మూడు, నాలుగు రోజులుగా కురవడంతో వరద నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టు మత్తడి పైనుంచి నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టు భూముల్లో వరినాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు.

– చింతలమానెపల్లి